వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 18 అక్టోబర్ 2023 16 పేజీలు

## నేడు రామప్పకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాక

- మహిళా డిక్లరేషన్.. బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- రామంజపురం సభలో మాట్లాడనున్న రాహుల్ గాంధీ
- ఏర్పాట్లను పరిశీలించిన సీతక్క సత్యనారాయణ రావు
- బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- ములుగు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క





8లో..

## ఎన్నికల వేళ.... కాసుల గోల

డబ్బుకు ఓటరు దాసోహమా.....?



- ఎంత అభివృద్ధి చేసినా తప్పని కాసుల లీల
- రాజకీయం కాదు వ్యాపారం....
- పోటీదారులంతా పెట్టుబడుదారులేనా...

**వరంగల్ ప్రతినిధి ప్రభాతవార్త :**

ఎన్నికలొచ్చా యంటే కొంతమందికి పండగే పండుగ ఎన్నికల వేళ....ఈ కాసుల గోల పెద్ద రచ్చే చేస్తుంది....ఈరోజుల్లో డబ్బెవరికి చేదు మరి అందుకే ఎలక్షన్లు వచ్చాయంటే నెల రోజులు పండుగే పండగ....గతంలో జనరల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపి ఎన్నికల్లో పెద్దగా డబ్బు పంపిణి ఉండేది కాదు.. అప్పట్లో పార్టీలకు పనిచేసే నాయకులకు కార్యకర్తలకు ముఖ్య అనుచర వర్గానికి ఖర్చు లుంటాయి కాబట్టి వారికి కొంత డబ్బు లిచ్చేవారు.. కాని రానురాను అది కాస్తా ఓటరు వరకు చేరింది. పార్టీలు పోటీ దారులు విజయమో...వీరస్వర్గమో తేల్చుకునేందుకు ఓటరును లొంగదీసుకునేందుకు డబ్బే ప్రధాన అస్త్రంగా భావించి డబ్బుల పంపిణి అలవాటు చేశారు.మొదట ఎవరి పార్టీవారు వారి అనుకూ లమైన ఓటర్లకు బూత్‌లెవల్లో పంపిణి ప్రారం భించారు. అది కాస్తా ఇప్పుడు ఆ పార్టీ ఈపార్టీ మనపార్టీ అనేది లేకుండ ప్రతి ఓటరుకు డబ్బు అందించే విధంగా పరిస్థితి మారి ఒదంటే ఆఘన తంతా రాజకీయ నాయ కులదే కదా...! ఓట రుకు డబ్బు, మద్యం, ఇతర

వివరాలు 2లో..

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే... నెంబర్ వన్

**మంత్రి సత్యవతిరాథోడ్**



**మహబూబాబాద్, అక్టోబర్17, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ అని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీలో ఏర్పాటు చేసిన పార్టీ సన్నా హక సమా వేశంలో మంత్రి..

2లో..

## ఎన్నికల నియమావళి కనుగుణంగా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య**



**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఎన్నికల నియమావళి కనుగుణంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రవీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ వరంగల్ వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా డబ్బు, మధ్యం, అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ప్లైయింగ్ స్క్వాడన్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు 9 వీడియో వ్యూవింగ్ టీ2ంలు..

16లో..

## కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన... కలెక్టర్



**ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్17, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లాఅధనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకుసంబందించి డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూంకు సిసి కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్నఅధికారులు, సిబ్బందికి,పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలు....

2లో..

## ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**



**జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని ఆర్‌టీసీ బస్టాండ్, డిపోవద్ద ఓటుహక్కు ప్రచారం, ఓటుహక్కు వినియోగంపై నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా

2లో..

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్



మహబూబాబాద్, అక్టోబర్17, (ప్రభాతవార్త) సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ అని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీలో ఏర్పాటు చేసినపార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల్లో దుర్భిక్షం పోయి సంక్షేమం వచ్చిందన్నారు. రాష్ట్రం వచ్చాక ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల ఆదాయంపెరిగిందన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సిఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీఅమలుకు నోచుకొని హామీలు ఇస్తున్నారని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలుఅధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలుచేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారన్నారు. ఎన్నికలు రాగానే కొత్తబిచ్చగాళ్ల మాదిరిగా కాంగ్రెస్, బిజెపి నాయకులుగ్రామాల మీద పడుతున్నారని నోరు తెరిస్తే చాలు అన్ని అబద్ధాలే మాట్లాడు తున్నాంన్నారు. ఆసరాపెన్షన్ దశలవారిగా రూ.5016వరకు పెంచుతూ దివ్యాంగులకు దశల వారిగా 6016కు పెంచుతా మని అన్నారు. అర్హులైన మహిళలందరికి నెలకు రూ.3వేల గౌరవ భృతి, రైతుబంధు రూ.16000లకు పెంచుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మూడవ సారి భారీ మెజార్టీతో గెలిచి సిఎం కేసిఆర్ మూడవసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవిత, జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మండలపార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ.. కాసుల గోల

వరంగల్ ప్రతినిధి ప్రభాతవార్త : ఎన్నికలొచ్చా యంటే కొంతమందికి పండగే పండుగ ఎన్నికల వేళ....ఈ కాసుల గోల పెద్ద రచ్చే చేస్తుంది....ఈరోజుల్లో డబ్బైవరికి చేదు మరి అందుకే ఎలక్షన్లు వచ్చాయంటే నెల రోజులు పండగే పండగ....గతంలో జనరల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంపి ఎన్నికల్లో పెద్దగా డబ్బు పంపిణి ఉండేది కాదు.. అప్పట్లో పార్టీలకు పనిచేసే నాయకులకు కార్యకర్తలకు ముఖ్య అనుచర వర్గానికి ఖర్చు ఉంటాయి కాబట్టి వారికి కొంత డబ్బు లిచ్చేవారు.. కాని రానురాను అది కాస్తా ఓటరు వరకు చేరింది..... పార్టీలు పోటీదారులు విజయమో...వీరస్వర్గమో తేల్చుకునేందుకు ఓటరును లొంగదీసుకునేందుకు డబ్బే ప్రధాన అస్త్రంగా భావించి డబ్బుల పంపిణి అల వాటు చేశారు.మొదట ఎవరి పార్టీవారు వారి అనుకూలమైన ఓటర్లకు బూత్‌లెవల్లో పంపిణీ ప్రారంభించారు. అది కాస్తా ఇప్పుడు ఆ పార్టీ... ఈపార్టీ... మనపార్టీ అనేది లేకుండ ప్రతి ఓటరుకు డబ్బు అందించేవిధంగా పరిస్థితి మారిందంటే ఆఘనతంతా....రాజకీయ నాయకులదే... కదా...! ఓట రుకు డబ్బు... మద్యం, ఇతర వస్తువులు....అలవాటు చేసి రాజకీయ పార్టీలు చేతులు కాల్చుకున్నాయి....ఇప్పుడు ఎంత అభివృద్ధి చేసినా....చివరకు గెలుపు ఓటములను పంపిణి చేసే కాసులే నిర్ణయిస్తున్నాయనేది వాస్తవం....నిఘా నేత్రాలు,,,,అధికార యంత్రాంగాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా... ఎంత పనిచేసినా... ఈతతంగం మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లు సాగుతుందనేది అందరికి తెలిసిందే.....ఈ కాసుల గోల ఒక్క అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లలో మాత్రమే కాదు...అది ఏ ఎలక్షన్ అయినా.... వార్డు మెంబర్ ఎలక్షన అయినా పార్లమెంట్ ఎలక్షన అయినా ఒకటే మంత్రం అభివృద్ధి మంత్రం అనుకుంటు న్నారా అయితే మీరు పప్పులో కాలేసినట్లే అభివృద్ధి మంత్రం కాదు.....అదేనండి కాసుల మంత్రం... కాదంటారా...? ఈపంపిణి అంతా పెద్ద తతంగం..... చివరికి... ప్రజాస్వామ్య దేశంలో రాజకీయాన్ని పెద్ద వ్యాపా రమే చేశారనటంలో అతిశయోక్తి లేదు.... ఒకప్పుడు రాజకీయం అంటే సమాజసేవగా గుర్తింపు ఉండేది....ఇప్పుడు రాజకీయమా కాదు.. కాదు వ్యాపారం ఇందులో పోటీదారులంతా పెట్టుబడు దారులే.... ఈ రాజకీయ పందేరంలో ఓడి పోయి నవారు వ్యాపారంలో నష్ట పోయినట్లు... .గెలిచిన వారు లాభపడినట్లు భావించాల్సిన పరిస్థితి దాపురించింది.. ఈ ఎన్నికల వేళ ఎన్ని సిత్రాలు ఉంటాయో మరి.... ఎన్నికల్లో కాసు లు పంపిణి పెద్ద లక్ష్యం.....ఈ కాసులు తామే పంపిణి చేసేందుకు నమ్మకమే మంత్రంతో నాయకుని మదిని దోచేందుకు ప్రయత్నాలు చేసే నాయకులు,,, కార్యకర్తలు కొంతమంది ఉంటే... ఇదేమి లేకుండా పార్టీకోసం...నాయకునికోసం నిజా యతీగా పనిచేసేవారు కొంతమంది ఉంటారు. ఈ పెద్ద ప్రహసనంలో ఒక్కోసారి రాజ కీయ నాయకులు (వ్యాపారులు) పెట్టుబడి దారులు బలైపోతుంటారు....గతంలో అంగబలం... అర్థబలం ఉంటేనే రాజకీయాల్లో రాణించ గలుగుతారని నానుడి...కాని ఇప్పుడు ఆర్థికంగా బలంగా ఉంటే చాలు....ఇంక ఏ బలం ఉండాల్సి అవసరంలేదు అన్నది జగమెరిగిన సత్యం....ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో అనధికారికంగా 30 నుంచి 40 కోట్లకు పైగానే ఖర్చు చేస్తున్నట్లు ఒక అంచనా....ఈలెక్కన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక పార్టీకి సంబంధించిన పోటీదారులు ఖర్చు చేసే మొత్తం సుమారు 500 కోట్లు ....ఇదేవిధంగా ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న అభ్యర్థికూడా ఇదే లెవల్లో ఖర్చు పెడితే 1000 కోట్లు అనధికారికంగా ఖర్చు చేస్తున్నట్లే.. ఇదంతా ముఖాముఖి పోటి ఉన్న దగ్గర...గట్టిగా త్రిముఖ పోటి ఉన్న దగ్గర మరో 500 కోట్లు లెక్కలోకి వచ్చినట్లే ఇలా రాజకీయ పెట్టుబడులతో పదవులు సాధించినప్పటికి మళ్లి ప్రజాసేవ చేయాల్సిందే....అభివృద్ధి పనులు చేపట్టాల్సిందే...కాని కాసుల పంపిణీతో గెలిచిన ప్రజాసేవకున్ని కాదు..కాదు..రాజకీయ వ్యాపారిని ప్రశ్నించే హక్కు ఓటరు కోల్పోతున్నాడనేది ఇక్కడ గమనించాల్సిన అంశం..... ఈ రాజకీయ క్రీడలో ప్రశ్నించే వ్యక్తిత్వం కాసుల కబంధ హస్తాల్లో నలిగి పోతుందనేది నగ్నసత్యం. అయితే ఇదంతా ఎలా మారాలి....ఎక్కడ మారాలి... విజ్ఞానం అంతా ఎమైపోతుంది... యువత అంత ఎందుకిలా అందరిలా దాసోహం అవుతున్నారనేది నేటి సమాజంలో సమాధానం లేని ఉపయోగించి యువత ఎంతమేరకు వీటిని ఉపయోగం చి డబ్బు పంపిణికి అడ్డుకట్ట వేసే విషయంలో ఎంత మేరకు పాత్రదా రులవుతారో...వేచి చూడాల్సిందే... దీనిపై ఆలోచించాల్సిన పరిస్థితి నేటి తరం ముందు ఉన్నది అనేది వాస్తవం.....

# ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

–జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య

జనగామ టౌన్, అక్టోబరు 17 (ప్రభాతవార్త) ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, డిపోవద్ద ఓటుహక్కు ప్రచారం, ఓటుహక్కు వినియోగంపై నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అత్యంత విలు వైనది ఓటుహక్కు అని అన్నారు. ఓటుహక్కుపై అందరూ అవగాహన పెంచుకొని తప్పకుండా వినియోగించుకోవాలని. ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాపరిధిలో జనగామ, తొర్రూరు, చేర్యాల మున్సిపల్ పరిధి, జనగామ జిల్లాలో వస్తుందని,




ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతీ ఒక్కరిలో ఓటుహక్కు వినియోగంపై ప్రత్యేక కార్యక్రమాలు స్విఫ్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగు తుందని, సామాజిక మాధ్యమాలు, సోషల్‌మీడియాలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అంతకు ముందు తెలంగాణ సాంస్కృతిక సారథులు, వారి పాటల ద్వారా ఓటర్లను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో స్విఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఆర్టీసీ డీఎం జ్యోత్స్న, ఆర్టీసీ కళాకారులు, సాంస్కృతిక సారథులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లను
# పరిశీలించిన కలెక్టర్

మహబూబాబాద్, అక్టోబర్17, (ప్రభాతవార్త)



పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లాఅదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబందించి డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్‌బాక్సులు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూంకు సిసి కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్నఅధికారులు, సిబ్బందికి,పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలుచేశారు. ఈ నెల 20లోగా అందజేయాలని ఆర్‌వోలను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆర్‌వో ఎల్.అలివేలు, సూపరింటెండెంట్ పవన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేనిపెస్టో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)



రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ గెలుపుకు కృషిచేయాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ బండ బిక్షంరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్య విషయాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.పార్టీ గురించి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడ్తున్న సంక్షేమపథకాలు, నూతనంగా అమలు చేయబోతున్న మేనిపెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.ఈ క్రమంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ కావడంతో, డోర్నకల్‌లో ఎమ్మెల్యేగా తానే గెలువడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,పిఏసిఎస్ చైర్మెన్ రాముగౌడ్,జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డి,కొమ్మినేని రవీందర్, సర్పంచ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్‌గౌడ్,రవి కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి,వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, సత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకన్న, సర్పంచ్‌లు వేముల రజితారెడ్డి,యాకయ్య,రజిత ఎంపిటీసి మధు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కేంద్రాలు తనిఖీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

(ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మంగళ వారం పట్టణంలోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, అంబేద్కర్ నగర్‌లో పోలింగ్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ శాఖ హైస్కూల్‌లో స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయా తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట జనగామ ఆర్డీఓ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రజిత, డీపీవో వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని బోడమాణిక్యతండా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి కొమురయ్య మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా అతనికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**పుల్లయ్యబోడులో వార్డు సభ్యులు చేరిక..**



కాగా మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో బిఆర్ఎస్ వార్డు సభ్యులు గుగులోతు ఈర్య భూక్య వెంకన్న, భూక్య బాలుతో పాటు మరికొంత మంది కార్యకర్తలు నాయకులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి దొంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నాయకులు వెంకటరెడ్డి, యాకయ్యగౌడ్, మహబూబ్‌సింగ్ రాథోడ్, ఇంద్రసేనారెడ్డి, మోహన్‌నాయక్, బుచ్చి రాములు, బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య ఈర్య రాదారపు బిక్షపతి, ఉపసర్పంచ్ కుసుమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 10 క్వింటాళ్ల బెల్లం పట్టివేత



**పరారీలో నిందితుడు**

పరకాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గుడుంబా తయారీలో వినియోగించే బెల్లంను అక్రమంగా తరలిస్తుండగా పరకాల పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తనిఖీలో భాగంగా సోమవారం రాత్రి నడికూడ మండల కేంద్రంలో పరకాల పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పద మారుతి 800 కారు పోలీసు వాహనాన్ని ఓవర్‌టెక్ చేసి పారిపోతుండగా పోలీసులు వెంబడించడంతో వాహనాన్ని పక్కకు ఆపి డ్రైవర్ పారిపోయాడని తెలిపారు. వెంటనే సంచుల సమక్షంలో కారును పరిశీలించగా ఏపీ 28 క్యూ 6556 కారులో పది క్వింటాళ్ల నల్లబెల్లం 10 కేజీల పటిక తరలిస్తున్నట్లు గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.58 వేలు ఉంటుందని కారుతో పాటు పై బెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారు ములుగు జిల్లా మల్లంపల్లి వైపు వెళుతున్నట్లు అనుమానిస్తున్నామని నిందితుని త్వరలో పట్టుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి జెడ్పీచైర్మన్ పరామర్శ



గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఇటీవల అల్లెం కాంతారావు మృతి చెందగా మంగళవారం రాత్రి ఆయన కటుంబ సభ్యులను ములుగు జెడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థికసాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, ఈసం సమ్మయ్య, సర్పంచ్‌లు బాలకృష్ణ, సుగుణలక్ష్మయ్యలతో పాటు ఆ పార్టీ మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సభ

**-ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఉదాశీనత -మళ్ళీ వచ్చే మండల సభలో సమస్యలపై సాగదీత -అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా సంయమనమే -ఇప్పటికైనా అధికారులు అలసత్వం చూపవద్దని హితవు -5 శాఖల అధికారులు డుమ్మా కొట్టిన వైనం -సభకు వచ్చిన పట్టీపట్టనట్లుగా సమస్యలు ఆవేదన**



మేడారం ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం నిర్వహించిన మండల సభ మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఎంపీడీవో ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మండల సభ సభను ప్రారంభిస్తూ వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్ మాట్లాడారు. మండలంలో సాగుచేసిన వరి, పత్తి, మిరప పంటలు ఎలాంటి వ్యాధులు లేకుండా బాగానే ఉన్నాయని రైతులు కూడా ఎక్కువగా పెట్టుబడి పెట్టకుండా సాగుదలకు అనుకూలమైన వాతావరణం ఉన్నందున రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఉదాశీనంగా అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరించారు. నవంబర్ 30న ఎన్నికలు ఉండగా ఎన్నికల విధులు నిర్వహించుటకు కొన్ని శాఖల అధికారులు వెళ్ళారు. సభకు వచ్చిన అధికారులు కూడా సమస్యలను తెలుపుతూ పట్టీ పట్టనట్లుగానే మాట్లాడడంపై కొంత నిరాసక్తి కలిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీవో శ్రీధర్‌రావు, ఏఈవో జే.రవికుమార్, సీడీపీవో మల్లేశ్వరి, భగీరథ ఏఈ ప్రవీణ్‌కుమార్, ఐటిడిఏ ఏటిడీవో దేశీరాం, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు కుక్కల శ్రీనివాస్, లింగాల ఎంపీటీసీ రవీందర్, మండల కో.ఆప్షన్ మెంబర్ ధిలావర్‌ఖాన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గాయత్రిదేవి అవతారంలో దుర్గాదేవి



గోవిందరావుపేట ప్రభాతవార్త:

పసర 163వ జాతీయ రహదారి ప్రక్కన, శ్రీలక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవములో భాగంగా మూడవ రోజైన మంగళవారం నారింజ రంగు చీరలో అంకరణ అమ్మవారు శ్రీ గాయత్రి మాత దేవిగా రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద దాతలు చెరుకూరి జయప్రద, చర్ప శకుంతల-తులసిరావు దంపతులు వారికి పూజారులు సునీల్, అజిత్‌లు అమ్మవారి కృపా కటాక్షాలు కలగాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరి మహిపాల్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, సామ ఆయిల్ రెడ్డి, యాస వీరారెడ్డి, లోల బొట్టు వెంకట్, సముద్రాల వెంకటేష్, కానూరి వాసు, ఎదునురి రమేష్, కందకట్ల దిలీప్, ఆకుల రవి, యాలం ఆదినారాయణ, పయ్యావుల సతీష్, దంపతులతో హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, బద్దం జనార్ధన్ రెడ్డి, ఏనుగు విజేందర్ రెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, బండి మణికంత, వణుకూరి సురేష్, భూక్యా సమ్మయ్య, నడికుదురు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మాజీ సర్పంచ్ కుటుంబానికి శ్రీధర్‌బాబు పరామర్శ

కాటారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



కాటారం మండలంలోని విలాసాగర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అందే సత్యనారాయణ తల్లి కిష్టమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. వారివెంట పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, యూత్ నాయకులు శశికాంత్, శ్రీధర్, లక్ష్మీనారాయణ, మహేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయాలి



దుగ్గొండి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం సమావేశం జరిగింది. అనంతరం వివిధ పార్టీల నుండి దొంతి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో అధికారంలోకి వచ్చే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, గిన్నె నర్సింహస్వామి, బొనగాల ఆగయ్య, ఒలిగె నర్సింగరావు, చౌడారపు బాలయ్య, రాజు, సాంబయ్య, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో ఓంకార్ వర్ధంతి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఓంకార్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఐక్య ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న ఆధ్వర్యంలో ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పీడిత పేద ప్రజల కోసం భూమి కోసం భుక్తి కోసం రైతన్నల కోసం ఓంకార్ నిరంతరం శ్రమించాడన్నారు. ఆయన యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నం శోభ, పెరుక వంశీ, పెరుక బాబు, శ్రీకాంత్, చంటి, అశోక్, సందీప్, ప్రభు పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-కనుకునూర్‌లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం**



**మహాముత్తారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం కనుకునూరు గ్రామంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డులను ఇంటింటా పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలీండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, వరి పంటకు రూ.500ల బోనస్, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి అవసరాలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.5లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత ఫించన్ ద్వారా ఫెన్షన్ రూ.4వేల పెంపు కల్పించనుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సదువలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ, మండల ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మేకల మల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆతుకూరి పోశయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూబీన్ నాయక్, సీనీయర్ నాయకులు చకినాల రాజు, ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చతర్ సింగ్, రంగు రమేష్, వావిళ్ల రవి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పిహెచ్‌సీ మహాముత్తారం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**మహాముత్తారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపు కున్నారు. ఈసందర్భంగా రంగు రంగుల పూలను సేకరించి ఓచోట చేరి బతుకమ్మలను పేర్చి ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రోన్ ద్వారా పిచికారీ ప్రదర్శన అవగాహన

**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

భారతీయ వరి పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరుశురాంపల్లి గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సమన్వయంతో డ్రోన్ ద్వారా వరిలో పురుగు మందులు, తెగుళ్ల మందు, ఎరువుల పిచికారీ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కీటక విభాగం శాస్త్రవేత్త డా.శ్రీధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ద్వారా సరైన సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన సమయం ఆదా చేయడంతో పాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను కాపాడి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎకరా పొలానికి 5నుంచి 6నిమిషాల్లో స్ప్రేయింగ్ పూర్తవుతుందని, మామూలు స్ప్రేయర్‌లతో గంట నుంచి 2గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు వ్యవసాయం చేయడం వల్ల పెట్టే పెట్టుబడులు తగ్గించుకొని మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్త డా.శ్రీధర్, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్, వ్యవసాయ విస్తరణాధికారి ప్రణయ్, గ్రామ రైతులు తిరుపతి రెడ్డి, సాగర్, మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మల్లయ్య, డ్రోన్ ప్రతినిధులు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



**కాటారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దేవరాంపల్లి, శంకరాంలపల్లి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న దూడపాక శోభా-శంకర్ దంపతులు



**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం మూడవ రోజు గాయత్రి దేవి రూపంలో అమ్మ వారిని అలంక రించారు. ఈపూజలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడపాక శోభా-శంకర్, పరశురాంపల్లి గ్రామానికి చెందిన మంతుర్తి రఘుపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న దంపతులకు ఆలయ అర్చకులు లంక రాజేశ్వర్ రావు శర్మ, కిషన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆకుల సుభాష్ ముదిరాజ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాహూల్ గాంధీ రాకతో ట్రాఫిక్ ఆంక్షలు



**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ములుగు జిల్లా రామప్ప రామంజపూర్‌లో నేడు రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీ రామప్పను సందర్శన అనంతరం రామాంజపూర్ వద్ద భారీ బహిరంగ సభ ఉన్నందున ట్రాఫిక్ ఆన్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మచ్చ సాంభమూర్తి తెలిపారు. గాంధీనగర్ క్రాస్ రోడ్ నుండి గణపురం మీదుగా వచ్చే వాహనాలను వెళ్తుర్లపల్లి క్రాస్ రోడ్ నుండి బుద్ధారం బండారుపల్లి మీదుగా ములుగుకి, పాలంపేట ఇంచర్ల వెంకటాపూర్ గ్రామాల నుండి భూపాలపల్లికి వెళ్ల వాహనదారులు ములుగు బండారుపల్లి బుద్ధారం మీదుగా వెళ్లాలని పోలీసులు సూచించారు. రాహూల్ గాంధీ పర్యటన సందర్భంగా ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలకు సహకరించాలని పోలీసులు తెలిపారు.

## రాహూల్, ప్రియాంక గాంధీల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు**



**చిట్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

నేడు ములుగు జిల్లాలో జరిగే ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహూల్, ప్రియాంక గాంధీల బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావులు పిలుపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావులు మాట్లాడారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రియాంక గాంధీ సభకు అత్యధికంగా మహిళలు తరలి రావాలని కోరారు. 19న జరిగే రాహూల్ గాంధీ బైక్ యాత్రను వజియవంతం చేయవలసిందిగా వారు కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు దబ్బుట రమేష్, మూల శంకర్ గౌడ్, బోట్ల రవి, గడ్డం కొమురయ్య, బిసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎంపిటీసీ దెబ్బుట అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీనగర్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మామిడి రమేష్ యాదవ్



**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

గాంధీనగర్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మామిడి రమేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామశాఖ అధ్యక్షుడిగా రమేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా పబ్బ రాములును నియమించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, ఎంపిటీసీ మారగని సరస్వతి-శ్రీనివాస్, సీనీయర్ నాయకులు బైరగాని కుమారస్వామి, రత్నం రవి, పొనుగంటి చందర్ రావు, బోట్ల స్వామి, కూతురు రమణ, వార్డు సభ్యులు గుండు లలిత-శంకర్, బినవేణి లక్ష్మీ-రాజయ్య, నాయకులు పెంట సదయ్య, సంకసాని రాజిరెడ్డి, బొల్లా బాలకృష్ణ, పబ్బ సంతోష్, పసుల రవి, ల్యాడల్లా శేఖర్, బినబోయిన భిక్షపతి, కడారి కుమారస్వామి, జంగా రవి, రేపాక వెంకన్న, మర్రి భిక్షపతి, బండి వేణు, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17 (ప్రభాతవార్త :
తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ సతీమణి తాటికొండ భావన అన్నారు. విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో పరీక్షల విభాగ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలను గౌరమ్మ దీపారాధన చేస్తూ ప్రారంభించారు. తెలంగాణ ప్రతీ ఆడపడుచు చేసుకునే పండుగ అన్నారు. అన్నివర్గాల అన్నికులాల అన్ని వయసుల ఆడపడుచులు చాలా సంతోషంతో జరుపుకునే పండుగ అని కొనియాడారు. ప్రకృతికి దగ్గరగా పూలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. సాంప్రదాయ పాటలతో సామూహిక నృత్యాలతో బోధనా బోధనేతర ఉద్యోగులు చాలా సంతోషంగా, కోలాహలంగా కోలాటాలు, బతుకమ్మ పాటలతో కనువిందు చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, మహిళా ఉద్యోగినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు పంట నష్టపరిహారం మంజూరు చేయాలని వినతి



పర్వతగిరి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త
అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం మంజూరి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బిజెపి జిల్లా నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన పలువురు రైతులతో హనుమకొండలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయినప్పుడు అధికారులు పంట చేల వద్దకు వచ్చి సర్వే చేపట్టారని, తీరా నష్టపరిహారం చెక్కుల్లో మాత్రం బాధిత రైతుల పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి నష్టపోయిన అర్హులైన రైతులందరికి పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చెవులపెల్లి చలపతిరావు, పల్లెపాటి రామచంద్రరావు, నాగినేని సుదర్శన్‌రావు, బండి కట్టయ్య, రాములు, సతయనారాయణ, మామిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడిద సునీల్



రాయపర్తి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త
ధర్మసమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలంలోని కాంట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద సునీల్‌ను ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ నియమించారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూడిద సునీల్ మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్బండ వర్గాల ప్రజలు, విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ధర్మసమాజ్ పార్టీని ఆదరించి బ్యాటరీ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తనకు ధర్మ సమాధి పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీఎస్పి ప్రచార కమిటీ సభ్యులు దామెర శ్రవణ్ మహారాజు, బరుపట్ల రాగూర్నాథ్, మహారాజ్, వేల్పుగొండ గణేష్, కందుకూరి సదానందం, వేల్పుగొండ స్వామి, దావీదు, గుండె సతీష్, గంగారపు శ్రీను, ఎల్లయ్య, గద్దల శ్రీకాంత్, కరుణాకర్ పాల్గొన్నారు.

# ఊరూరుకి ఆరూరి పాట ఆవిష్కరణ



పర్వతగిరి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త
వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తూ నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి కష్ట సు:ఖాలతో పాలు పంచుకుంటూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేద ప్రజల అభ్యున్నతి నిరంతరం పాటు పడుతున్న బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మూడోసారి గెలుపుకై మండలంలోని తురకల సోమారం గ్రామానికి చెందిన రచయిత గాయకుడు డెక్క అశోక్ ఊరూరుకి రాసి ప్రత్యేక గీతాన్ని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నేడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తనపై పాడిన పాటను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, అలా ఎప్పటికీ గుండెల్లె పెట్టుకునే పాట ఇది అని అంటూ ఈ పాటకు పనిచేసిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు బందుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోవులను ప్రతి ఒక్కరు రక్షించాలి

**- గోశాల గౌరవ అధ్యక్షుడు మహేష్ అటర్వాల్**



రాయపర్తి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త
గోవులను ప్రతి ఒక్కరు రక్షించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మంగళవారం మండలంలోని బంధన్‌పల్లి గ్రామంలో బాలాజీ గోశాల ఆధ్వర్యంలో పదిమంది రైతులకు అనేక దూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను ఎవరు హింసించకూడదని వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతులలో పంటలు పండించినట్లయితే భూసారం పెరుగుతుందని రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లేగ దూడలను కాపాడుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ దుర్గం రాజా, గ్రామ సర్పంచ్ దీప్లా నాయక్, గోశాల ప్రతినిధులు ఎం రాజేష్, గోశాల కార్యదర్శి లావుడ్య రవీందర్, వార్డు మెంబర్ దేవ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఏమాయే..?

పరకాల-(ప్రభాతవార్త
పరకాల నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అపహాస్యం పాలవుతుంది. ఎన్నికల నియమావళి వచ్చి తొమ్మిది రోజులు దాటిన పార్టీల బ్యానర్లు, వాల్ పెయిం టింగ్‌లను తొలగిం చడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం పౌరులను ఆగ్రహానికి గురిచేస్తుంది. భారత ఎన్నికల నియమావళి ప్రకారం ఎలక్షన్ కోడ్ రాగానే ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ఏ రాజకీయ పార్టీ బ్యానర్లు, వాల్ పేయింటింగ్స్ కనిపించడం నిషేదం. ప్రజాస్వామ్య ఎన్నికల సంగ్రామంలో వాటిని ఎట్టి పరిస్థితిలో కూడా పౌరులకు కనిపించకుండా ఓటర్ల ప్రభావం పడకుండా చూడడం అధికార యంత్రాంగం విధి. కానీ పరకాల మున్సిపల్ పరిధిలో పలు రాజకీయ పార్టీల బ్యానర్లు, వాల్ పేయింటింగ్స్ ప్రధాన కూడళ్లలో దర్శనం ఇవ్వడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది, మున్సిపల్ యంత్రాంగం, చేవడుతున్న అలసత్వం విధులపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు.

## అన్నపూరణదేవిగా అమ్మవారు



పరకాల, అక్టోబర్ 17, (ప్రభాతవార్త
పట్టణంలోని భవాని కుంకుమేశ్వర దేవస్థానంలో దుర్గాదేవి అమ్మవారు శరన్నవరాత్రుల్లో మూడవ రోజు శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు మంగళవారం దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు పాటు నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కోమళ్లపల్లి సంపత్‌కుమార్, శర్మప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. భక్తులు విరివిగా తరళివచ్చి అమ్మవారి సేవలో తరించారని ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.

# నీతి నిజాయితికి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఓంకార్

**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
నీతికి నిజాయితీకి త్యాగాలకు నిలువెత్తు నిదర్శనం అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అని అలాంటి త్యాగదనుల ఆదార్ధాలను పునికి పుచ్చుకొని కష్టజీవుల రాజ్యం కోసం కృషి చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ అన్నారు. తెలంగాణ రైతాంగా సాయుద పోరాట యోధుడు ఎంసిపి(యు) వ్యవస్థాపకులు అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో ఓంకార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించి నినాదాలు చేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగిన సభలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమం ˇజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని దోపిడి పీడనలకు వ్యతిరేకంగా సమ సమాజం ఏర్పాటు కోసం సర్వ దారపోశాడని ఈ క్రమంలో ప్రాణాన్ని సైతం లెక్క చేయక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గాని నిర్బంద కాలంలో గాని మొక్కవోని ధైర్యంతో ప్రజలకు ధైర్యాన్ని నింపుతూ ఐదు సార్లు ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఆదర్శవంతమైన పాత్ర పోషించి చరిత్రలో దిక్సూచిగా నిలబడినాడని ఇప్పటికీ బూర్జువా పార్టీల నేతలు సైతం ఓంకార్ పేరు ప్రస్థావిస్తున్నారంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుందన్నారు. సమాజం మారాలంటే కుల వ్యవస్థ అడ్డుగా ఉన్నదని సామాజిక న్యాయమే అందుకు పరిష్కారమని వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అంటూ విషది కరించిన మేధావి ఓంకార్‌ని ఆయన చూపిన



బాటలో సామాజిక న్యాయస్థాపన ద్యేయంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌ను స్థాపించి వివిధ పార్టీలకు సామాజిక సంఘాలను ఐక్యపరికి ఎంసిపిఐ(యు) మాత్రమే అని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓంకార్‌ని ఆశయ సాధనకు నిలబడే అభ్యర్థులను గెలిపంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గణిపాక బిందు, అచ్చం లక్ష్మి, స్వరూప, నాగరాజు, అల్లం అయిలమ్మ, భవాణి, కొమురమ్మ, స్వప్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సెక్కండి.. బహుమతి పొందండి

**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
బతుకమ్మ, దసరా పండగలను పురస్కరిం చుకొని ఆర్టీసి బస్సులలో ప్రయాణించే వారికి రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నగదును అందుకునే అద్భుత అవకాశాన్ని ఎండి సజ్జనార్ కల్పిం చారని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఆర్టీసి నర్సంపేట డిపో మేనేజర్ కే.ప్రసూనలక్ష్మి పిలు పునిచ్చారు. మంగళవారం బస్టాండ్‌లో మోడల్ బతుకమ్మను ఏర్పాటు చేసి ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 30 వరకు ఆర్టీసి బస్సులలో ప్రయాణం చేసిన వారికి బహుమతులు అందజేస్తున్నామని ఆమె తెలి




పారు. ప్రయాణం అనంతరం టిక్కెట్ వెనకాల పేరు ఊరు, చరవాణి నెంబర్లను రాసి నర్సంపేట బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా పెట్టెలో టిక్కెట్లను వేయాలని అన్నారు. ఇందుకోసం స్త్రీ, పురుషులకు వేరు వేరు లక్కీ డ్రా పెట్టెలను అందుబాటులో ఉంచామన్నారు. పండుగ అనంతరం రీజియన్ పరిధిలో ఐదుగురు స్త్రీలను, ఐదుగురు పురుషులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి రూ.9900 నగదు రూపాయలను అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా దసరా, బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం అదనపు బస్సులను కూడా నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. కావున పండుగ పూట ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించకుండా అమ్మలాంటి ఆర్టీసి బస్సులలో సురక్షిత ప్రయాణంతో పాటు అదనపు బహుమతులు పొందాలని డీఎం ప్రసూనలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ జె.భవాణి, ఏఎంఎఫ్ పాపిరెడ్డి, సూపర్‌వైజర్ సాంబయ్య, నర్సయ్య, స్వామి, మౌనిక బాబురావు పాల్గొన్నారు.

# రేవూరి ప్రకాష్‌రెడ్డితో బిజెపికి ఒరిగిందేమి లేదు



**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
రేవూరి ప్రకాష్‌రెడ్డి బిజెపిలో చేరడం వల్ల పార్టీకి ఒరిగింది ఏమి లేదని... ఆయన పార్టీ వీడటం వల్ల పార్టీకి తీరని నష్టమేమి లేదని రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మన్మోహన్రావు అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడతూ భారీ జనతా పార్టీ కార్యకర్తలు ఒక సిద్దాంతం కోసం పనిచేసే వారని, రేవూరి ప్రకాష్‌రెడ్డి బిజెపిలో చేరే మందు అతను ఒక్కడే చేరాడని అతను వెళ్లిపోయాడని అతనితో పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. మూడు సార్లు నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచినా అనుభవం ఉన్న వ్యక్తి మోడి నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్రము దేశంలో బిజెపి మించిన పార్టీ లేదని భారతీయ జనతా పార్టీలో చేరుతున్నాని గొప్పగా చెప్పిన వ్యక్తి తన స్వార్థ్యం కోసం భారతీయ జనతా పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అతని వలన నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులుచాలా అవమానాలకు గురయ్యారు. ప్రకాష్‌రెడ్డి బిజెపి పార్టీకి వచ్చి వాటిని ఎదగకుండా విషయాలు తప్ప అతనితో పార్టీకి ఎలాంటి లాభం జరగలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీని విమర్శించే హక్కు ప్రకాష్‌రెడ్డికి లేదని రాభోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరు కలిసికట్టుగా పనిచేస్తామని అందరం పార్టీ కోసం పనిచేస్తామని పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి ఉంటామని నర్సంపేటలో కాసాయజెండా ఎగురవేస్తామని ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం అంజనేయులు వనపర్తి మల్లయ్య, కూనమల్ల పృద్విరాజ్, కుంబం కోమల్‌రెడ్డి, యాక సాయిలు, బండారి వెంకటేశ్వర్లు, కొరటాల శ్రీనివాస్, పోతరాజు కార్తిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ ఆఫర్లను పోలిన బీఆర్ఎస్ మేనిఫెస్టో



**నల్లబెల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
బీఆర్ఎస్ మేనిఫెస్టో పండుగ పూట అమెజాన్ ప్లిప్కార్ట్ వాళ్లు దసరా దీపావాళి ధమాకా ఆఫర్ పెట్టినట్లు పెట్టి ఆ తర్వాత తీసేసినట్లు ఉందని బిఎస్పి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి వైనాల కార్తిక్ అన్నారు. మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో కేవలం ఎన్నికల కోసమే అని మళ్లి పక్కకు పెట్టేవే అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నియామకాలు జరగడం లేదు అని తెలంగాణ రాష్ట్రము కావాలని, ఉమ్మడి రాష్ట్రము వద్దు అని 1300 మంది విద్యార్థులు అమరులై రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పిస్తే ఈ రోజు బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఉద్యోగాల నోటిఫికేషన్ పత్తా లేదు, భవిష్యత్తుకు భరోసా లేదు, నిరుద్యోగుల ఊసే లేదన్నారు. ఉద్యోగ నియామకాల ప్రస్థావన లుదు. అభివృద్ధి మాటే లేదు. కౌలు రైతుల ప్రస్థావన లేదు. ఉద్యోగులకు పీఆర్సీ లేదు పేదలకు ఇళ్ల లేవు, వైద్య ప్రమాణాలు లేవు మరొకసారి తెలంగాణను నిట్టనిలువునా ముంచేందుకు మేనిఫెస్టో తయారు చేసి తమ కుటిల రాజకీయ తత్వాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గాదం యాదవ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్లూరి రామకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ బీవీఎఫ్ కన్వీనర్ బండ్ల వేణు, అజయ్, నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కొక్కు ప్రణయ్, పొన్నాల రాకేష్, బండ్ల లక్ష్మణ్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
పట్టణంలోని పదో వార్డులో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ, వార్డు ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతరణంలో అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పదో వార్డు మహిళా బృందం వేద పండితులు నిశాంత్‌శర్మచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని పెద్దలు మహిళలు ప్రజలు అధికంగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి భారీగా బీఆర్ఎస్‌లో చేరిక



**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
పట్టణంలోని 16వ వార్డు నుండి స్థానిక వార్డు కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ రాజు ఆధ్వర్యంలో 85 కుటుంబాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ రాజు, నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దొంతి సమక్షంలో కాంగ్రెస్ చేరిక

**నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌కే షఫిక్ ఎండి సల్మాన్ ప్రియతమ నాయకులు ఏఐసిసి సభ్యుడు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 16వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట, పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే షఫీక్, 23వ వార్డుకు చెందిన ఎండి సల్మాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు పెండెం రామానంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాణాల శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## సరిహద్దుల్లో తుపాకుల మోత ..!

-ఎదురుకాల్పులతో దద్దరిల్లిన దండకారణ్యం
-మాటువేసి మావోల మకాంపై చుట్టుముట్టిన పోలీసులు
-ఎన్‌కౌంటర్‌లలో తప్పించుకున్న మావోయిస్టు అగ్రనేతలు
-కాల్పుల్లో మృతిచెందిన డివిజన్ కమిటీ కమాండర్
-ఏజెన్సీ హై అలర్ట్ ప్రకటించిన పోలీసు అధికారులు
-కొద్దిరోజులుగా ములుగు, భద్రాద్రికొత్తగూడెంలో అలజడి రేపిన మావోలు
-వరుసగా పోలీసులకు పట్టుబడిన కొరియర్‌లు





**మేడారం, ప్రభాతవార్త :**
ఎన్నికల హడావుడితో ఏజెన్సీ ప్రాంతం అంతా వేడెక్కిపోయింది. పోలీసు అధికారులు ఎన్నికల ప్రక్రియపై దృష్టి పెట్టారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టు అగ్రనేతలు గోదావరి దాటి ఏజెన్సీ అడవుల్లోకి వచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు సరిహద్దుల్లో మొహరించారు. పోలీసుల రాకను గమనించని మావోయిస్టులు సమావేశమైనట్లు తెలిసింది. ఈ క్రమంలో పోలీసు బలగాలు మావోల మకాంను చుట్టుముట్టినట్లు తెలిసింది. ఇరువర్గాల మధ్య హోరా హోరీగా కాల్పులు జరిగినట్లు సమాచారం. తుపాకుల మోతతో దండకారణ్యం అడవులు దద్దరిల్లిపోయాయి. ఈ ఎదురుకాల్పుల్లో చాలా మంది మావోయిస్టులకు గాయాలు అయినట్లు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే మావోయిస్టు మృతదేహం కనిపెట్టినట్లు జేబులో ఉన్న ఆధారాలను బట్టి డివిజన్ కమిటీ కమాండర్‌గా గుర్తించినట్లు తెలిసింది. మావోయిస్టుల రాకను అలర్ట్ అయిన పోలీసులు చెక్‌పెట్టేందుకు వ్యూహరచన చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐదు ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులు హై అలర్ట్ ప్రకటించి అన్ని చెక్‌పోస్టులను అప్రమత్తం చేశారు. ఇదిలా ఉండగా కొద్ది రోజులుగా ములుగు జిల్లాతో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు అలజడి రేపారు. ఐదు కమిటీల కొరియర్‌లు పల్లెల నుండి పట్టణాలకు వెళ్ళి మందుగుండు, వాళ్ళకు కావాల్సిన సామాగ్రిని తరలిస్తుండగా వాహనాల తనిఖీలు పట్టుబడ్డారు. వాజేడు మండలం సమీపంలో ఒక ముఠా పట్టుపడగా భద్రాచలంలో మరో ముఠా పోలీసులకు పట్టుబడింది. ఈ క్రమంలో మావోయిస్టుల మకాం ఎక్కడ వేశారనేది కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టుకున్నట్లు తెలిసింది.

## గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబాను విక్రయిస్తున్నా ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పసర ఎస్ఐ ఏస్కే మస్తాన్ తెలిపారు. మంగళవారం ఉదయం మండలంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు చల్వాయి మరియు మచ్చాపుర్ గ్రామంలో తనిఖీ చేశారు. చల్వాయి గ్రామానికి చెందిన బండి బిక్షపతి వద్ద పది లీటర్లు, గుడుంబాను స్వాధీన పరుచుకున్న మని, అదేవిధంగా మచ్చాపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి రాజయ్య నుండి పది లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

## ములుగు గడ్డపై అడుగు పెట్టేహక్కు రాహుల్ గాంధీకి లేదు

**మేడారం, గిరిజన యూనివర్శిటీని**
**ఏనాడు ప్రస్తావించని రాహుల్ గాంధీ**
**సిఎం అభ్యర్థి ఎవరో రామప్పలో ప్రకటించాలి**
**కాంగ్రెస్ గ్యారంటి స్కీములు ఎలా అమలు చేస్తుంది ?**
**తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**
**ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
ఉమ్మడి రాష్ట్రంలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ప్రజలను అష్ట కష్టాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలన కారణంగా ఆనాడు భ్రూణ హత్యలు నిత్యం కొనసాగగా, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సింఎ కెసిఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడమే కాకుండా, భ్రూణ హత్యలు లేకుండా చేసిందని, జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్ తదితర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా కేసిఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో మినీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు నాగజ్యోతి మాట్లాడుతూ మహిళా డిక్టరేషన్ పేరుతో నేడు ములుగు జిల్లాలో పర్యటించనున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వారి పార్టీ 50 ఏళ్ల పాలనలో మహిళా సంక్షేమానికి చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని పోడు రైతులకు పట్టాలు అందించే క్రమంలో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత ్వం 2005 లో రూపొందించిన అ ట వీ హక్కుల చట్టంలోని పొంతన లేని నిబంధనలతో పట్టాల జారీలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచి ్చందని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క రెండు సార్లు ములుగు ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఏసింది ఏమీలేదని అన్నారు. గిరిజన బిడ్డగా పోడు కష్టాలను తాను కళ్లారా చూసానని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పట్టాల కోసం రైతులు ఆందోళన చేస్తే తుపాకుల తూటాలతో కాలి ్చ చంపిన చరిత్ర ఆ పార్టీకి ఉందని గుర్తు చేశారు. గిరిజనులు సాగుచేసుకొని కడుపునిండా తినకుండా చేసిన ఆ పారీ ్ట నేడు ఓట్లు అడిగేందుకు ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వెళుతుందో ప్రజలకు చెప్పాలని అన్నారు. సాగుదారులను, యజమానులను చేసింది సిఎం కేసిఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానం ప్రస్తుతం స్కాం గ్రెస్ లా కొనసాగుతుందని, హైదరాబాద్ టూ ఢిల్లీ వయా బెంగుళూరు మీదుగా సాగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. దళితుల, బీసీ ల సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోని ఆ పార్టీ నేడు తెలంగాణ ప్రభుత్వం దళితులు, బీసీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేకపోతుందని తెలిపారు. దీనికి నిదర్శనం ఇటీవల పథకాలను నిలుపుదల చేయాలని, సీతక్క కోర్టులో కేసు వేయడమేనని అన్నారు. పేద ప్రజలు బాగుపడితే చూసి ఓర్వలేని తనం సీతక్కకు ఉందని, ప్రభుత్వ పథకాలు, పార్టీ నాయకులకే అందిస్తున్నారని, సీతక్క నీలాపనిందనలు వేస్తున్నారని, తొలి విడత దళిత బంధులో ఆమె ఎవరికి పథకాలు అందించిందో మేడారం సమ్మకు గద్దెవద్ద కాని, ఆది దేవత గట్టమ్మ వద్ద కాని బహిరంగంగా చర్చకు రావాలని సవాలు విసిరారు. బిఆర్ఎస్ హయాంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో 10 వేల మందికి కళ్యాణ లక్ష్మి అమలైందని, సీతక్క లబ్దిదారుల వద్దకెళ్లి పథకం అందించిన క్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అవినీతి ఏమైనా ఉందాని నిరూపంచాలని తెలిపారు. లేని పక్షంలో సీతక్క ఆమె అనుచరులు చేసిన అవినీతిని బయటపెట్టెందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని తన ఖాతాలో వేసుకోవాలని చూస్తే ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని, రానున్న ఎన్నికల్లో బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బడే నాగజ్యోతి గెలుపుకు కార్యకర్తలు కృషిచేయాలి

**కేసిఆర్ తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**



**ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం 100 ఓట్లకు ఒక ఇంచార్జీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేష్, డిసిసిబి డైరెక్టర్లు ఎర్రబెల్లి గోపాల్ రావు హాజరైన ఈ సమావేశంలో లింగాల రమణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కేసిఆర్ తోనే సాధ్యమని ఆయన తెలిపారు. బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కేసిఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని, వాటి గురించి ప్రజలతో చర్చించాలని ఆయన పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికలో లక్ష్మీదేవిపేట గ్రామం నుండి 450 ఓట్ల మెజార్టీ ఇచ్చారని, ఈ సారి ఎన్నికలో 1000 ఓట్ల మెజార్టీ ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమార స్వామి, నల్లగుం ట సర్పంచ్ మందల సుచరిత రెడ్డి, సీనియర్ నాయకులు సూర్యనేని మురళీధర్ రావు, ఎంపీటీసీ పత్రి లక్ష్మి దశరథం, మేడారం ట్రస్టు డైరెక్టర్ తండ రమేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేష్, నాయకులు కూరేళ్ల రామాచారి, హర్జీ నాయక్, ముడిగె రాజ్ కుమార్, అంతటి రాము, నడిగొట్టు సుదర్శన్, అల్లిమియా, చీకుర్తి మధు యాదవ్, ఎంబటి సదయ్య, బండ్ల రాజయ్య, జిముడ రాజు, అంతగిరి రాజు, చిర్ర వీరస్వామి, చిలుక కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవి అలంకారాంలో దుర్గామాత

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా స్థానిక రామాలయంలో అమ్మవారు మూడవ రోజు మంగళవారం లలితాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మణికంఠ శర్మ అమ్మవారిని లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చణలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ , ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్,, మాలాదారణ స్వాములు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**
**-13గ్రామాలలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు**
**-బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు**
**-అభివృద్ధి సంక్షేమమే పార్టీ జండా..ఎజండా..!**
**-సిఎంగా కేసిఆర్ హ్యాట్రిక్ ఖాయం..**

చిట్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం నాలుగున్నర ఏండ్ల కాలంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడిందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి స్పష్టం చేశారు. జరిగిన అభివృద్ధిని చూసి ఎన్నికల్లో ఆశీర్వ దించాలని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్ర మంలో భాగంగా మండలంలోని వెంచ రామి, అందుకుతండా, చైన్, నైన్‌పాక, వరికోల్‌పల్లి, జడలపేట, భావుసింగ్‌పల్లి, కొత్తపేట, గోపాల పురం, ఒడితల, లక్ష్మీపురం తండా, పాసిగడ్డ తండా, దూత్‌పల్లి గ్రామా లలో కార్యకర్తలతో ఆత్మీయ సమా వేశాలు ఏర్పాటు చేశారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం కేసిఆర్ నిర్దిష్టమైన విజన్‌తో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పథకాలను రూపొందించి ఆదుకోవడం జరిగిందని



పేర్కొన్నారు. సాగు, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ రైతుబంధు పథకంతో వ్యవసాయ రంగాన్ని పండగ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా అదనపు పథకాలను రూపొందించి అమలు పరిచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫె స్టోను చూసి ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు పుట్టిం స్తోందని చమ త్క రించారు. ప్రజా శ్రేయస్సు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం సిఎం కేసిఆర్ రూపొందించిన మేని ఫేస్టోను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నిన సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ బద్దలు కొట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వెన్నుదన్నుగా నిలిచి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచు కున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి మోస పోవద్దని, నియోజకవర్గాన్ని అన్ని అంగులతో అభివృద్ధి చేసిన తనను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా సాగిన ఆత్మీయ కార్యకర్తల



సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, చిట్యాల, టేకుమట్ల జడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ కూర మైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, సర్పంచ్‌లు భాస్కర్, సాంభమూర్తి, తొట్ల లక్ష్మీ, రత్నాకర్ రెడ్డి, నారాయణ రావు, దుప్పటి రజిత-శ్రీనివాస్, నెహ్రూ, పులి వెంకట్, మల్లేష్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపనకై విద్యార్థులు పోరాడాలి

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

విద్యార్థులు తమ తరగతి పుస్తకాలతో పాటు సమాజాన్ని కూడా చదివి, సమాజంలోని అనేక రుగ్మతలపై పోరాడాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభపక్ష నాయకులు చాడవెంకట్‌రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్టలోని మిత్ర ఎసి కన్వెన్షన్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏఐఎస్ఎఫ్ శ్వేతా అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతుల సభ ప్రారంభం కాగా సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య



పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి బ్రిటీష్ వారిని తరిమిన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌ది అని అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) విద్యార్థులకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందని, అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘంలో మీరున్నందుకు గర్వపడాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలని అలాంటి విద్యార్థులు మంచి సమాజం కోసం శ్రమించాలని అన్నారు. నేడు దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని కవులు, కళాకారులు, రచయితలపై ప్రజల కోసం మట్లాడే వారిపై ఉపా కేసులు పెట్టి వేసదిస్తున్నారని దేశంలో రాజే లేనప్పుడు రాజ ద్రోహం కేసు ఎక్కడిదని మండిపడ్డారు. బిజెపి దేశ ప్రజలలో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నదని చాడ ఆరోపించారు. బిజెపిని దేశం నుండి తరిమి వేయడం ద్వారానే దేశంలో ప్రజా స్వామ్యానికి రక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ చేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బీవీఎస్ ఆర్ మోహన్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్, స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే. మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, రెహమాన్, నాగజ్యోతి, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఊట్కూరి ప్రణీత్‌గౌడ్, బాషబోయిన సంతోష్, రాష్ట్ర నాయకులు ల్యాదల్ల శరత్, జెర్రిపోతుల జనార్ధన్, మాగం లోకేష్, జోసెఫ్, రవితేజ, చరణ్‌యాదవ్, నరేష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:



అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై పోలీ సులు దాడి చేసిన సంఘటన మండలంలో మంగళ వారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి అంజనా పురం గ్రామంలో అంగోత్ పీరి అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై పోలీసు సిబ్బందితో దాడి చేసి 20లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని, నిల్వ ఉంచిన 250లీటర్ల బెల్లంపానకంను ధ్వంసంచేయడం చేసి బాధితురాలిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, రాము, భద్రు, శ్రీను, సిబ్బంది తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



పరకాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పరకాల పట్టణం, దామెర మండలం కోగి ల్వాయి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కులు గులాబి కండువా కప్పు కున్నారు. వారికి పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని ఆయన నివాసంలో వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందని, సీఎం కేసిఆర్ పరిపాలనలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ సారథ్యంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు వర్గ విభేదాలకు తావు లేకుండా పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతినిత్యం, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి మోయినోద్దీన్ పాల్గొన్నారు.

## శంకర్‌నాయక్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్17, ప్రభాతవార్త



మూడవసారి బిఫాం తెచ్చిన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నాకలిసి పుష్పగుచ్చం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మూడవసారి గెలిపించు కుంటా మన్నారు. ఆయన వెంట నాయకులు గుట్టయ్య, పులిశ్రీను, ఇరుగు సతీష్,కొండ్ర శ్రీను, రాజమ్మ, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు రామప్పకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాక

ములుగు/వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని రామంజపురం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరై మహిళా డిక్లరేషన్ ప్రకటించనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావులు మంగళవారం బహిరంగ సభ ఏరా ్ట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా డిక్లరేషన్ భారీ బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ 18, 19 వ తేదీలలో ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాలలో



పర్యటించనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 18న సాయంత్రం ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో రామప్పకు చేరుకొని రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అక్కడి నుండి రామంజపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మహిళా డిక్లరేషన్ పై మాట్లాడనున్నారు. సభ అనంతరం వెల్తుర్ల పల్లి క్రాస్ రోడ్, గణపురం, గాంధీనగర్ క్రాస్ రోడ్, చెల్పూరు మీదుగా జెన్ కో గెస్ట్ హౌస్ కు చేరుకొని, రాత్రి అక్కడే బస చేస్తారు. 19న ఉదయం 7.30 గంటలకు 5 ఇంక్లైన్ కమాన్ నుండి బాంబుల గడ్డ వరకు నిరుద్యోగ యువత నిర్వహించే భారీ బైక్ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొననున్నారని సీతక్క, సత్యనారాయణ రావులు వెల్లడించారు. ర్యాలీ అనంతరం అక్కడి నుండి తిరిగి రామగుండం



పర్యటనకు వెళ్తారని వారు వివరించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ కమిటీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.



# రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

**వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎన్నికల సెల్ ఏర్పాటు**

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన అదనపు కమిషనర్**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమికషనర్ షేక్ రిజ్వానా బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో 106 వరంగల్ (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ అనుమతులకు చెందిన ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, అనుమతులు కోరే వివిధ రాజకీయ పార్టీలు 48 గంటల ముందుగా అనుమతులు పొందాల్సి ఉంటుందని, అనుమతులు పొంద డానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల అనుమానాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్, ఎన్నికల ప్రత్యేక కంట్రోల్ రూం, ఎన్నికల ప్రత్యేక సెల్, రిటర్నింగ్ అధికారి గది ఏర్పాటుతో పాటు ఏకగవాక్ష విధానం (సింగిల్ విండో)లో అనుమతులు పొందడానికి సువిధ



సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

**ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కమిషనర్**

బల్దియా ప్రధాన కార్యాల యంలో ఎన్నికల నిర్వ హణకు గాను ఏర్పాటు చేసిన వివిధ ఎన్నికల సెల్‌లను మంగళవారం అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. రాజకీయ పక్షాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అనుమతులు మంజూరు చేయా లని అన్నారు. ఈ కార్య క్రమంలో పర్యవేక్షకులు ఆనంద్, ఎన్నికల డిటి మదుసూదన్, ఎఎస్ఓ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ మధు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచింది

**-ఏఐసిసి అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణ అధికార ప్రతినిధి డాలి శర్మ**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిందని ఏఐసిసి అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణ అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఏఐసిసి అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణ అధికార ప్రతినిధి మేడం డాలి శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటే చేసే మాట నిలబెట్టుకున్నది సోనియాగాంధీ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్ధం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలిందన్నారు. తెలంగాణలో బడుగు బలహీణ వర్గాలు యువకులకు ఆడిఆశే అయింది. బాగుపడ్డది అంటే అది కేసీఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణ రాష్ట్రాన్ని చెదులు పట్టినట్లు పట్టి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుంది. యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది. తెలంగాణ రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాదపు టంచుల్లో ఉంది. ప్రవళిక ఆత్మహత్యతో అధికార పార్టీకి ఎక్కడ చెడ్డ పేరు వస్తదని ప్రవళిక ఆత్మహత్యని బాయ్ ఫ్రెండ్ మోసం చేశాడంటూ తప్పుడు మాట్లాడుతూ కుటుంబాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తోంది. అధికారం కోసం ఎంతకైనా బిఆర్ఎస్ ప్రభుత్వం దిగజారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఏఐసిసి అబ్జర్వర్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్‌రావుదళ్వి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి.శోభారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఇనగాల వెంకట్రాంరెడ్డి, బక్క జడ్సన్, డాక్టర్ పులి అనిల్‌కుమార్, కే.ఆర్, నాగరాజు, బొమ్మెల్లి దేవేందర్, బంక సంపత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**మీ కష్టసుఖాల్లో ఉన్న నన్ను మూడో సారి ఎమ్మెల్యేగా దీవించండి**

**నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమం కోసం పాటుపడతా**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**

*ఐనవోలు,(వర్ధన్న పేట)ప్రభాతవార్త*



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నాటి ఉద్యమ నేత,సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా పని చేస్తున్న బిఆర్ఎస్ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెలే ్య అరూరి రమేష్ మాట్లాడారు.తెలంగాణ ప్రా ంత ప్రజల గోసలు తెలిసిన సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందన్నారు.పేదల అవసరాల మేరకు పథకాల రూపకల్పన చేసి ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడుసీఎం కేసీఆర్ అని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషపడే విధంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో తయారు చేశారన్నారు.మీకే గ్యారంటీ లేదు..సూత్రాలకు గా ్యరంటీఎక్కడిదని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు.బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి సహాయం చేయకపోగా మొండి చేయి చూపి తెలంగాణలో అధికారంలోకి వస్తామని పగటి కలలు కనవద్దని హితాబు పలికారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీల మాయ మాటలు నమి ్మ మోస పోవద్దని ప్రజలను కోరారు. రెండు పర్యా యాలు నమ్మి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గంలో రాజకీయలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించామని చెప్పారు.నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నన్ను మూడోసారి ఎమ్మెలే ్యగా దీవించాలని కోరారు.వర్ధన్నపేట ప్రజలు చైతన్యవంతులు ఎవరూ చెప్పిన మాట మీద నమ్మకం ఉందో ఆ పార్టీని ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,జడ్పీటీసీ మార్గం బిక్షపతి, ఎంపీపీలు అప్పారావు,మార్నేని మధు మతి రవీందర్‌రావు,మున్సి పల్ చైర్మన్ అంగోతు అరుణ,వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,పోలేపల్లి శంకర్‌రెడ్డి,కౌన్సి లర్లు,కార్పొరేటర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# పోలీసు కమిషనర్‌ను కలిసిన బల్దియా కమిషనర్

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ పోలీసు కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన అంబర్ కిశోర్‌ఝూను బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా మంగళవారం పోలీసు కమిష నరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బల్దియా కమిషనర్‌తో పాటు సిటీ ప్లానర్ వెంకన్న పోలీసు కమిషనర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పెద్ది

*దుగ్గొండి, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని దుర్గామాత శాఖాంబరి అవ తారంలో దర్శన మిచ్చారు. మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దుర్గా మాతకు ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వరరావు, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

*ఖానాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దంగడ్డ గ్రామానికి చెందిన గద్దల శ్రీనివాస్ గుండెపోటుతో మంగళవారం మృతిచెందగా ప్రార్ధివ దేహానికి బిఆఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుద ర్శన్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇతని వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.


# బతుకమ్మ,ధసరా పండుగ ఏర్పాట్లు

*నడికూడ,ప్రభాతవార్త:*



బతుకమ్మ,ధసరా పండుగ సందర్భంగా నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్య ఆద్వర్యంలో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలకు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.గ్రామంలో లైటింగ్,పారిశుద్య పనులు,చెట్ల తొలగింపు,ఆట స్థలంలో చదును చేయించే పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఇందులో భాగంగా ముస్త్యాలపల్లి నుండి చౌటుపర్తికి వెళ్ళే దారిలో భారీ వర్షాలకు రోడ్డు ద్వంసం కాగా మొరం నింపి తాత్కాళిక మరమ్మత్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల రవిందర్,గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ వార్త



# పచ్చి అబద్ధాల కోరు కేసీఆర్..!

- పల్లా ప్రజల సేవకు రాలేదు..!!
- జనగామ డీసీసీ అధ్యక్షులు

**కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

పచ్చి అబద్దాల కోరు సీఎం కేసీఆర్ అని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లాలో జరిగిన సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ, చేర్యాల ప్రాంతానికి సాగునీరు అందించేందుకు అప్పటి సీఎం వైఎస్ఆర్ ద్వారా గండిరామారం, వెల్దండ, బొమ్మకూరు, కన్నెబోయినగూడెం, లద్నూరు, తపాస్‌పల్లి రిజర్వాయర్లను తాను సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే రిజర్వేషన్లు పూర్తిచేసి సాగునీరు అందించారని, చీటకోడూరు రిజర్వాయర్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిచేసిందని, జైపాల్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నప్పుడు రూ.22.80కోట్లతో బోర్లు, మోటార్లు, పైపులైన్లు వాటర్‌శుద్ధిచేసి పట్టణ ప్రజలకు నీరు




అందించడం జరిగిందన్నారు. చేర్యాల డివిజన్ ఎందుకు ఏర్పాటు చేయలేదని, చేర్యాల ప్రజలు పనులకోసం హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్‌కు పోతున్నారన్నారు. రంగప్ప చెరువు నిండి నీళ్ల బాలాజీనగర్ చెరువులా మారుతుందని, పదేళ్లనుంచి మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మా మొఖం చూసి ఎవ్వరూ ఓట్లు వేయరని దయాకర్‌రావు అన్నారు... ప్రజలకు మీ మొఖం మీ నాయకుడి మొఖం ఇంకా ఎన్నిరోజులు చూస్తారు.. మీ ఓటమిని మీరే అంగికరించారన్నారు. ఎమ్మెల్సీగా రెండుసార్లు గెలిచిన పల్లాకు జనగామ గుర్తుకు రాలేదు, జనగామకు ఒక్కరూపాయి కూడా ఖర్చుపెట్టలేదని, ఇక్కడి నిరుద్యోగులందరిని మోసం చేశారని, సోమవారం జరిగిన బహిరంగ సభలో మీ జనగామకు అని మాట్లాడిని పల్లా పరాయి వాడు కాబట్టే మీ అని సంబోధించారన్నారు. అందుకే పక్కా లోకల్ అయిన తనను గెలిపించాలని కొమ్మూరి కోరారు. డబ్బు మదంతో ఎన్నికల్లో ప్రజలను కొనాలని చూస్తున్నారని, జనగామ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు వారు కర్రకాల్చి వాతపెడతారని తెలిపారు. కార్యక్రమంలో గిరికొండల్‌రెడ్డి, బనుక శివరాజ్‌యాదవ్, వేమల్ల సత్యనారాయణరెడ్డి, కంచరాములు, చారబుడ్ల దయాకర్‌రెడ్డి, వంగాల మల్లారెడ్డి, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడుత రవియాదవ్, మేడ శ్రీనివాస్, గంగం నర్సింహారెడ్డి, సిలువేరు సంపత్, కొత్తకరుణాకర్‌రెడినడ, గంగరబోయిన మల్లేశ్, ముస్త్యాల చందర్, రాంచందర్, ఆంజనేయులు, బొట్లనర్సింగరావు, పిట్టల సతీష్, ఆకుల లక్షనమయ్య, బండారు శ్రీనివాస్, పట్టూరి శ్రీనివాస్, రంగురవి, గనిపాక మహేందర్ పాల్గొన్నారు.

## చిరు వ్యాపారి రోధన..!

- అన్యాయంగా తన గుడిసె కూల్చారని ఆవేదన
- కౌన్సిలర్ కావాలనే చేశాడంటూ ఆరోపణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులో గల చిరు వ్యాపారి గుడిసెను మున్సిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్‌తో కలిసి కూల్చేశారని, వారి కుటుంబాన్ని రోడ్డుపై పడేశారని చిరు వ్యాపారురాలు ఆవేదన వ్యక్తంచేశారు. అదేవార్డుకు చెందిన ఓ కౌన్సిలర్ ఆ వ్యాపారి దగ్గర డ్రమ్ములు, క్యాన్లు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో వారు కొద్దిమొత్తంలో అయినా డబ్బులు ఇస్తేనే ఇస్తామని చెప్పడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సదరు కౌన్సిలర్ తమ దుకాణంను కావాలనే కూలగొట్టించారని ఆరోపించారు. తమ కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి కౌన్సిలర్‌కు సరైన బుద్ధిచెప్పి తమకు న్యాయం చేయాలని చిరు వ్యాపారస్తురాలైన వై.లక్ష్మీ ప్రభుత్వాన్ని కోరారు. వారు గత పదిసంవత్సరాలకు పైగా అదే రోడునడపై చిన్న గుడిసెను వేసుకుని పచ్చడిజారులు, ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ములు అమ్ముకుంటు జీవనం కొనసాగిస్తున్నామని, తమ కుటుంబంలో పది ఓట్లుకూడా ఉన్నాయని ఇటువంటి వారిని కనికరించకుండా ఇలా దాడిచేయడం సరైంది కాదని, వెంటనే అధికారులు తమకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈవిషయాన్ని తెలుసుకున్న స్థానిక బీజేపీ నేతలు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి మున్సిపల్ అధికారులకు నచ్చచెప్పి వ్యాపారులకు అండగా నిలిచారు. దీంతో ఆ కుటుంబం వారి గుడిసెపై దాడికి పాల్పడిన కౌన్సిలర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

## వికాస్‌కాలేజీలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

*జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంబురంగా తొమ్మిదిరోజులపాటు జరుపుకునే బతుకమ్మ సంబరాలలో భాగంగా మంగళవారం నాల్గవరోజు సందర్భంగా నానబియ్యం బతుకమ్మను జిల్లాకేంద్రంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలలో కళాశాలలోని అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, స్నిగ్ధ, హేమలతతోపాటు విద్యార్థినిలు సంస్కృతి సాంప్రదాయంగా అలంకరించుకుని బతుకమ్మలతో కళాశాలలో చేతపట్టుకుని వచ్చి సందడి చేశారు. దీంతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొనబడడంతోపాటు కళాశాల అధ్యాపకులురాళ్లు విద్యార్థులతో కలిసి ఆడిపాడారు. వేడుకల్లో కళాశాల అధ్యాపకులు ఇ.ఉపేందర్‌రావు, ఎనుముల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీలోకి భారీగా చేరికలు

*కొడకండ్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



మండలంలోని హక్యతండా గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌పార్టీలో గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య చంద్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ధర్మారపు భిక్షపతి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ, పీసీసీనాయకులు నిరంజన్‌రెడ్డి, వెంగళరావు, ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ కుందూరు మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నూనెమంతుల సోమనర్సయ్య, మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యనాయక్, విద్యార్థి నియోజకవర్గ అధ్యక్షులు హరగోపాల్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్, కలీం, రావుల సురేందర్‌రెడ్డి, అంజయ్య, కిషన్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న అభినాష్

*జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లోని బీసీ సాధికారక భవన్‌లో నాయీబ్రాహ్మణ జనసంస్థ అధ్యక్షులు మురహరి శ్రీధర్ నిర్వహించిన ప్రతిభ పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో భాగంగా 2023సంవత్సరంలో ఉత్తమ సేవారత్న పురస్కారంను జనగామకు చెందిన కొత్తపల్లి అభినాష్‌కు అందచేశారు. ఈసందర్భంగా పురస్కారాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సూరనయపల్లి సారంగపాణి, ప్రొ.సావిత్రి, కవి రాపోలు సుదర్శన్, పారిశ్రామిక వేత్త రాంబాబు చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ లింగం, ప్రముఖ సినీనటులు రాంఖీ, చేర్యాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

*పాలకుర్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త :*




మండలంలోని తిరుమలగిరి గ్రామానికిచెందిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు నరేష్, రజనీకాంత్, సదయ్య, ప్రశాంత్, జీడి సంజయ్, చారగొండ్లరాజు, సతీష్, పర్శరాములు, ఎండి.షమిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, ముస్కు రాంబాబు, సర్పంచ్ వి.యాకాంతరావు, పెంటయ్య, కూటికంటి రాజు, రాజు, బక్కనాగరాజు, పర్శరాములు, సుధాకర్, మామిండ్ల శోభన్‌బాబు, తిరుపతినాయక్, గజ్జి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి చెక్‌పోస్టువద్ద ఎంపీ పసునూరి, మాణిక్రావు టాక్రే వాహనాల తనిఖీ

*జనగామ, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



ఎన్నికల కోడ్‌లో భాగంగా పెంబర్తి చెక్‌పోస్టు వద్ద మంగళవారం సాయంత్రం డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కాంగ్రెస్ నాయకుడు మాణిక్రావు టాక్రే వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పాటించాలని, నాయకుడు మాణిక్రావు టాక్రే వాహనాలను నిలిపి తనిఖీచేయడం జరిగిందని, ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని వాహనదారులకు సూచించారు.

# కేసీఆర్ బచ్చన్నపేటను గుర్తుచేయడం తప్ప చేసిందేమీలేదు..!

## -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప

*బచ్చన్నపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

కేసీఆర్ తెలంగాణలోని ప్రతీసభలో బచ్చన్నపేటను గుర్తుచేయడం తప్ప ఆయన చేసిందేమీ లేదని బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం జనగామకు వచ్చిన కేసీఆర్ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను గత పదిసంవత్సరాలలో నెరవేర్చకపోగా మొసలికన్నీరు కార్చుతున్నారని, అవినీతి, అక్రమాలు, భూకబ్జాదారులతో అవినీతి నియంత పాలనను అందిస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం కేసీఆర్ ప్రజలను వంచిస్తూ మరోసారి మాయమాటలతో ప్రజలను మోసపుచ్చేందుకు ఈ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గానికి గత పదిసంవత్సరాలు ఒక భూకబ్జాదారుని చేతిలోపెట్టి ప్రజలను తిప్పలు పెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, పదిసంవత్సరాల నుంచి మోసం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దించాలని ప్రజలు చూస్తున్నారన్నారు. పదేళ్లుగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు కొత్తగా



మేనిఫెస్టో అమలు చేస్తామనడం సిగ్గుచేటన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను నిండా ముంచిన సర్కార్ బీఆర్ఎస్ సర్కార్ అని, చేర్యాలను అధికారంలోకి రాగానే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామన్న కేసీఆర్ మరి చేరానయల ప్రజలు ఎన్నో రోజులు ఉద్యమం చేస్తుంటే ఏం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సభలో మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని తీసుకొని రండి అని ప్రజలకు చెప్పిన ముఖ్యమంత్రికి అదే ప్రజలు రాజేశ్వర్‌రెడ్డిని డిపాజిట్ రాకుండా ఓడగొట్టి పంపిస్తారు గుర్తుపెట్టుకో కేసీఆర్ అని అల్టిమేటం ఇచ్చారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం మీద కేసీఆర్ సవితి ప్రేమ చూపెట్టడం చాలా సిగ్గుచేటని విమర్శించారు. బచ్చన్నపేటలో ఉన్న భూములను మీ బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసినప్పుడు కనబడలేదా మీకు బచ్చన్నపేట అని ప్రశ్నించారు. బచ్చన్నపేట మీద మీరు ఎంత మాట్లాడినా ఇక్కడి ప్రజలు నమ్మరన్నారు. మండలకేంద్రంలో ప్రజలకు మరుగుదొడ్లు సహితం లేక మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం బీఆర్ఎస్ నాయకులకు తెలియదా అన్నారు. కనీస వసతులు కూడా కల్పించలేని సిగ్గులేని సర్కార్ కూట్లో రాయితీయలేనోడు ఏట్లో రాయి తీస్తాడా ప్రజలు గుర్తించాలన్నారు.

## గడప గడపకు బీజేపీ ప్రచారం

*కొడకండ్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో, మండలంలోని రంగాపురం, రామన్నగూడెం, మొండ్రాయి గ్రామాలలో మంగళవారం బీజేపీ మండలశాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో బీజేపీ గడపగడప కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగురడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా బీఆర్ఎస్‌కు అమ్ముడు పోవడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలే అని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఎన్ని ప్రలోభాలు పెట్టినా మందు, డబ్బులు ఇచ్చినా తీసుకుని బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. బీజేపీ అభివృద్ధి బాటలో నడిస్తే బీఆర్ఎస్ కాంగ్రెస్‌పార్టీలు అబద్దాల ప్రచారం చేసి ప్రజలను మోసం చేయడం వాళ్ల అభివృద్ధి అని అన్నారు. వాళ్ల మాటలు నమ్మి మోసపోకండి అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోమన్న, మండల ఉపాధ్యక్షులు రమేష్, సమ్మయ్య, పాదయాత్ర చేస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టివేత

*పాలకుర్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని బొత్తలపర్రె గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వాంకుడోతు సత్తెమ్మ, వాంకుడోతు రమేష్ ఇంటివద్ద సారాబట్టి నడుపుతున్నారనే పక్కా సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా వారినుంచి ఐదులీటర్ల గుడుంబా, నలభై కిలోల పట్టిక, ఇరవై కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. నిషేధిత గుడుంబా ముడిసరుకు సరఫరాదారు ఫత్తేపూర్ గ్రామానికిచెందిన గుగులోతు ప్రవీణ్‌లతోపాటు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

*పాలకుర్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన మానసిక వికలాంగుడు గాయాల మధు, గాయాల సోమయ్య ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ట్రస్టు ప్రతినిధులు వారిని పరామర్శించి బియ్యం, నెలకు సరిపడా నిత్యావసరాలను దాతల సహకారంతో ఆ కుటుంబానికి మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ఇరుగు ఎల్లేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

*కొడకండ్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో పాఖాల, ఏడునూతుల, రంగాపురం, నర్సింగాపురం, రేగుల, రేగులతండా, రామవరం, లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, మొండ్రాయి, పెద్దబావితండా, జీబీతండా, కొడకండ్ల ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏడునూతుల, పాఖాల గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు మంత్రి సమక్షంలో పార్టీలో చేరగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మార్కెట్‌చైర్మన్ పేరం రాము, మండల ఎన్నికల పరిశీలకులు భానుకిరణ్, మండల రైతుబంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, దేశగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దుర్గాదేవి దర్శనం

*జనగామ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కిష్టబాయి వద్దజరుగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వడంజరిగింది. సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవిగా అలంకృతమైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఓ చేతిలో అక్షయపాత్ర, మరో చేతిలో గరిటపట్టి మానవాళి ఆకలి దప్పులను తీర్చే తల్లి అన్నపూర్ణదేవి రూపంలో దుర్గామాత దర్శనమిచ్చి భక్తుల్లో పారవశ్యాన్ని నింపుతోంది. నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో ఉన్న దుర్గామాతను దర్శించుకుంటే అన్నాదులకు లోపంలేకుండా ఇతరులకు సైతం అన్నదానం చేసే సౌభాగ్యాన్ని పొందుతారనేది ప్రతీతి. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో శేషు, శ్రీకాంత్, త్రయంబకేష్,నరేష్, జగదీష్,నవీన్, ప్రేమ్, సరిత, రేణుక, విఘ్నేష్, హనీష్, భక్తులు పాల్గొన్నారు.

## 27న జరిగే పార్టీ బహిరంగసభను విజయవంతం చేయాలి

*చిల్పూర్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*



నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మంగళవారం తన నివాసంలో చిల్పూర్ మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈనెల 27న స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. ఈ సభకు అన్ని కులాల వారు, మహిళలు, కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనెలలోనే నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని చిల్పూరు మండలంలో నాలుగు క్లస్టర్‌లను ఏర్పాటు చేసి బూత్‌కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్నకుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు

*చిల్పూర్, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

మండలంలోని లింగంపల్లి గ్రామానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొడుగు వెంకన్న అనారోగ్యంతో మృతిచెందగా మండల కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు కందకోలు బాలరాజు ఆధ్వర్యంలో వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కంకటి నరేందర్, రాజు, కొత్తూరి రమేష్, కందుకూరి రాజు, కంకటి రవీందర్, ఆవుల రవి, గాజుల రజని, తీగల యాదగిరి, వల్లె శివరాజ్, ఊరడిరాజు, రాజశేఖర్, పురుమని రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పీసువాగు నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు

**- నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికీ పూర్తికాని పీసువాగు ప్రాజెక్టు**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



పాల్వంచ రూరల్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లారం దాని చుట్టుపక్కల 8 గ్రామాలకు సాగునీరు అందించే పీసువాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉల్వనూరు, గంగదేవిగుప్ప, కొతనత బంజర, పాత బంజర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఓటర్లను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గ్రామస్తులతో కలిసి పీసువాగు ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1989లో రూ.34 లక్షలు మంజూరు చేసి 33 ఏళ్లగా నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. పీసువాగు ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయితే మల్లారం, నర్సింహాసాగర్, లక్ష్మీదేవిపల్లి, బంజర, గుండ్ల మడుగు తదితర గ్రామాల్లోని సుమారు ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజనుల పట్ల వైఖరికి పీసువాగు నిర్మాణమే నిదర్శనమని అన్నారు కొత్తగూడెంలో బీఎస్పీ గెలిచిన ఆరు నెలల్లో పీసువాగు ప్రాజెక్టు పనులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, బండి రమణి, కోలా మల్లికా, ముంతాజ్‌లు పాల్గొన్నారు.

## లాభాల వాటాను పంపిణీ చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్17, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు లాభాల వాటాను తక్షణమే అందజేయాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. గత ఏడాది లాభాల వాటాను కార్మికులకు అందజేయాలని కోరుతూ కేటికే 5వ గని వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టిన అనంతరం గని మేనేజర్‌కు వినతి పత్రంను అందజేశారు. అనంతరం బుచ్చయ్య మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో కార్మికుల శ్రమతో సింగరేణి సంస్థ 2222 కోట్ల లాభాలను ఆర్జించగా 32 శాతం పంపిణి చేయాలని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అక్టోబర్ 16న కార్మికులకు లాభాల వాటాను పంపిణి చేస్తామని ఆదేశాలు జారీ చేసినప్పటికి ఎన్నికల కోడ్‌ను అడ్డంకిగా చూపి వాయిదా వేయాలని యాజమాన్యం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. తక్షణమే కార్మికులకు లాభాల వాటాను పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ అభ్యర్థిగా ధరఖాస్తు

భూపాలపల్లి, అక్టోబర్17, ప్రభాతవార్త



వైఎస్సార్ టీపీ భూపాలపల్లి ఎంఎల్ఎ అభ్యర్థిగా అప్పం కిషన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ధరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థిగా నామినేషన్ వేయటం కోసం ధరఖాస్తు చేసుకోవటం జరిగింది. ఆయన వెంట నాయకులు పల్లేబోయిన తిరుపతి, గణేష్, అల్లే అర్జున్, నరేష్, దేవేందర్, క్రాంతి, సతీష్, కిరణ్, నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం

భూపాలపల్లి, అక్టోబర్17, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ 1000 క్వార్టర్స్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌పైన యోగా హాల్‌లో అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు పిరమిడ్ మాస్టర్స్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శ్రీ సత్యసాయి ధ్యాన మండలి పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో అంతర్ముఖ యోగలో ఉచితంగా శిక్షణ ఇవ్వగా పట్టణంలోని పలువురు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ సుజాత, సీతామాలక్ష్మి, కామకృష్ణ పాల్గోన్నారు.



## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేద్దాం

**- పొంగులేటి, తాటి వర్గీయుల ఐక్యతారాగం**

చంద్రుగొండ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త: పార్టీ అధిష్టాన అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వర్గీయులు ఐక్యతారాగం వినిపించారు. రైతుబందు మాజీ జిల్లా సమన్వయ కర్త అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఇంట్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, భోజ్యా నాయక్, నల్లమోతు రమణ మాట్లాడారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన అయ్యన్నపాలెంలోని లక్ష్యాగార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు దారం గోవిందరెడ్డి, సారెపల్లి శేఖర్, రుక్మిణి, సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, అంతటి రామకృష్ణ, కృపాకర్‌లు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపివేసిన లాభాల వాటా పంపిణీ చేపట్టాలని వినతి

కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే5లో ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణిలో ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపివేసిన సింగరేణి లాభాల వాటా పంపిణీ చేపట్టాలని వినతి పత్రాన్ని సంక్షేమాధికారికి అందించారు. ఈ నెల 16వ తేదీన చెల్లించాల్సిన లాభాల వాటా ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేశారని, కోడ్ రాకముందే ప్రకటన చేసినలాబల వాటాను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

# అధికార పార్టీలో జెడ్పీటీసీ చేరికపై భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**- ఎంపీ నామా, పార్థసారధి రెడ్డి సమక్షంలో చేరనున్న వెంకటరెడ్డి**

చంద్రుగొండ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త: అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు గెలుపు కోసం మండల అధ్యక్షుడు, నాయకుల ఆధ్వర్యంలో మండల ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలో కల్లోలం రేపి ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డిని అధికార పార్టీలోకి లాక్కునే దానిలో గత కొన్ని రోజుల నుంచి ఎంపీ బండి పార్థసారధి రెడ్డి భరోసాతో అధికారం పార్టీలో లాగే ప్రయత్నాలు ఫలించాయి. అందుకు ఉదాహరణ సోమవారం చంద్రుగొండ కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్‌తో కటీఫ్ చేసి ఆ పార్టీకి రాజీనామా చేసి జిల్లా అధ్యక్షుడికి తన రాజీనామా లేఖను



పంపించిన విషయంపాఠకులకు విధితమే. తనతో పాటు మండలంలో కాంగ్రెస్ పార్టీకి కటీఫ్ చెప్పి దానిలో మండల పార్టీ ముఖ్య నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉన్నట్లు వెల్లడించారు వెంకటరెడ్డి. తనతో పాటు మండలంలోని వందల సంఖ్యలో అధికార పార్టీలో చేరేందుకు మండల కేంద్రంలో రేపు జరగబోయే భారీ బహిరంగ సభకు అధికార పార్టీ నాయకులు సభ ఏర్పాట్లు నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. వారి సమక్షంలోనే జెడ్పీటీసీ వెంకటరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి అధికార పార్టీలోకి భారీ చేరికలు ఉంటున్నట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు.

**- రేపు జరిగే బహిరంగ సభలో అధికార పార్టీలో చేరుతున్న కొనకండ్ల:**

సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నాకు అధికార పార్టీ నాయకుల నుంచి ఆహ్వానం పలికారు. ఆ పార్టీలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చ సమక్షంలో అధికార పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా తమతో పాటు వెంకటరెడ్డి బలగం కూడా భారీగానే చేరుతున్నట్లు వెల్లడించారు.

# జాతరకు ముస్తాబౌతున్న కోట మైసమ్మ దేవాలయం

కారేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయితీలో గల శ్రీ కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోట



మైసమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా జాతర జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో 2వ అతి పెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర మరికొద్దిరోజుల్లో భక్తులను కనువిందు చేయనుంది. కొలిచిన వారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కోటమైసమ్మ అమ్మవారి జాతర ఈ నెల 23వ తేదీ విజయదశమి నాడు ప్రారంభమై 5రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఆలయ కమిటీ వారు 5రోజులకు సంబందించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల నుండి కూడా ఈ జాతరకు లక్ష మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనపూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ది. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. ఆలరింపచేయనున్న వినోదం జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా, పెద్దలకు ప్రత్యేక వినోద వాతావరణం నెలకొంటుంది. జాతరకు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీట్రైన్, బ్రెక్‌డ్యాన్స్, కోలంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు శ్రీకోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేతశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాటు పనులు



పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదే విధంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు మాట్లాడుతూ.... జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి మద్దతుల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు.

# వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుస్తుంది





## కోర్ కమిటీ సమావేశంలో ఎంపి నామ నాగేశ్వరరావు

వైరారూరల్,అక్టోబర్17,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలురుపాడు మండలాల బిఆర్ఎస్ కోర్ కమిటీ సభ్యుల సమావేశం ఖమ్మంలో సూర్యతేజలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములునాయక్, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఐక్యంగా ఉందని, ఇదేవిధంగా అందరు ముందుకు వెళ్లి బానోతు మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఇప్పటికే మండల సమావేశాలు, బూత్ కమిటీలు పూర్తి చేసుకున్నామని, మండల కోర్ కమిటీలు ఏర్పాటు చేసిన కోర్ కమిటీలు ప్రతిరోజు మండలంలో పర్యటించి ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించి కెసిఆర్ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ మేనిఫెస్టో వివరించాలని అన్నారు. మరల బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాలు బిఆర్ఎస్ గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు - ముగ్గురి అరెస్ట్,

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సూర్యాపేట డిటిఎఫ్ మరియు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలుచోట్ల దాడులు నిర్వహించి 3 కేసులునమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. చౌటపల్లికి సారా తరలిస్తున్న భూక్యా గోవిందును అరెస్టను అరెస్ట్ చేసి ఒక టివిఎస్ ఎక్స్ఎల్ బైక్, 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకోగా అలాగే కొత్తతండా భూక్య సేవా మఠంపల్లికి సారా తరలిస్తుండగా అతన్ని అరెస్ట్ చేసి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి టివిఎస్ ఎక్స్ఎల్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మఠంపల్లి మండలంలోని అవిరేణికుంటతండా నుండి పెదవీడుకు సారా తరలిస్తున్న బాణోతు కొండాను అరెస్ట్ చేసి అతనినుంచి 15 లీటర్ల సారా, హీరో బైక్‌ను స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ శివకృష్ణ, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, నాగమణి, రఫీ, నాగరాజులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం

మరిపెడ,అక్టోబర్17,ప్రభాతవార్త



మనం ఉండే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం అవుతాయని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కందాల ప్రవీణ్అన్నారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మాట్లాడుతూ.. సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలన్నారు. మురికినీరు నీలిచిన చోట బ్లీచింగ్ ఫౌడర్,కిరోసిన్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. జ్వరం వచ్చినప్పుడువెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావాలన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్లు,చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ నాకే వస్తుంది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకే అధిష్టానం సీటు కేటాయించనుందని లక్ష్మి గ్యాస్ ఏజెన్సీస్ అధినేత్రి స్రవంతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల సమూవేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన 25సంవత్సరాలుగా ఇల్లెందు ప్రాంత ప్రజలకు సుపరిచితు రాలినని తనకు ప్రజల మద్దతు తనకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. తమ తాతల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామన్నారు. గడిచిన ఎన్నికల్లో పోటీలో సీటు కేటాయించకపోవడంతో ఎన్నికల బరిలోనుంచి దూరంగా ఉండాల్సివచ్చిందన్నారు. ఈ దఫా టికెట్ రావడం ఖాయమని ఎన్నికల్లో గెలుపు సైతం తనదేనన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం

గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:



శ్రీదుర్గాదేవి శరన్నావరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆశ్వయుజ శుద్ద తదియ మంగళవారం మండలంలో పలుగ్రామాలలోని మండపాలలో శ్రీదుర్గాదేవి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శమిచ్చారు. మండల పరిధిలోని స్థానిక ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో, శివాలయం ఆవరణం, సమతాహైస్కూల్ ఆవరణం, పూమ్యతండా, మర్రిగూడెం, శేరిపురం మర్రిగూడెం, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, తదితర గ్రామాలలో అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు వేదపండితుల మంత్రోత్సారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీదుర్గాదేవి మండపంలో వేదపండితులు చల్లా రామశాస్త్రీ, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు పండితులు ఉదయం మండపంలో గణపతి పూజ, అమ్మవారికి అష్టోత్తర, సహస్రానామార్చనలతో భక్తులు, అమ్మవారి మాలదారణ ధరించిన స్వాములు నిష్టగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ, అనంతరం అన్నదానం నిర్వహించారు. మర్రిగూడెంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించే అమ్మవారి మండపంలో అమ్మవారికి పసుపు కుంకుమ భక్తిగా సమర్పించి 108బిందెలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించి, సాయంత్రం వేదపండితులు మంత్రోత్సహరణల నడుమ అమ్మవారికి మాలధారణ స్వాములతో గుమ్మడికాయల పూజ భక్తిగానిర్వహించారు. నవరాత్రులలో ఉదయం గణపతిపూజ, అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రారంభం, తీర్థప్రసాదాల వితరణ, సాయంత్రం మూలవిరాట్ అమ్మవారికి నిత్యార్చన, హోమం, పవళింపు సేవలు నిర్వహించబడునని పూజాకార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు ప్రాప్తులు కాగలరని కమిటి, భక్తబృందం కోరారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల మండపాల శ్రీదుర్గాభవాని భక్తబృందం, అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు, తదితరులున్నారు.

## ఘనంగా షోయాబుల్లాఖాన్ జయంతి వేడుకలు



గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:

దివంగత జర్నలిస్టు షోయాబుల్లాఖాన్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురష్కరించుకొని మంగళవారం టిడబ్ల్యుజె(ఐజెయు) ఆద్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపంవద్ద షోయాబుల్లాఖాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు వారు మాట్లాడుతు షోయాబుల్లాఖాన్ పత్రికారంగానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బందితో కలిసి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా ఉపాద్యక్షులు షేక్‌బుడాన్, జిల్లా సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తోడేటిరాము, బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటీ ఉపాద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్, తెలంగాణ ఉద్యమనాయకులు భూక్య నాగేశ్వరావు, కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, బిఎస్పి బయ్యారం, గార్లమండల అద్యక్షులు అజ్మీర వెంకన్న, న్యూడెమక్రసి నాయకులు షర్ఫుద్దిన్, భూక్యహరినాయక్, షేక్ యాకూబ్‌పాష, గుగులోత్ సాయికుమార్, సంఘం సభ్యులు తాళ్ళూరి కొండల్‌రావు, రూపన్ శంకర్, నేలంశ్రీనివాస్, మహ్మద్ జాన్‌ఖాన్, దువ్వసతీష్, కృష్ణకుమార్, రవిశంకర్, మాదాశ్రీకాంత్, కందునూరి ఈశ్వరలింగం, వజ్రం నాగేశ్వరావు, తరుణ్, తదితరులున్నారు.

# శాసన సభ బిజేపి టికేట్ తనకే కేటాయించాలని

## డికె అరుణ,ఈటెలను

## కలిసిన డా.రవీంద్రనాయక్



నెల్లికుదురు,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)

బిజేపి పార్టీ మానుకోట అసెంబ్లీ టికేట్‌ను తనకే కేటాయించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉద్యమకారులు డాక్టర్ మాలోతు రవీందర్ నాయక్ మంగళవారం హైద్రాబాద్‌లో మండల కేంద్రానికి చెందిన మాజీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు బీరవెల్లి సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు వెల్కాచి నాగయ్యశాస్త్రితోపాటు పలువురు నాయకులతో కలిసి బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, బిజేపి ప్రచార కమిటీ చైర్మెన్ ఈటెల రాజేందర్‌లను కలిసి పరిస్థితి వివరించినట్లు డాక్టర్ రవీందర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దశాబ్దాల కాలంగా బిజేపిలో క్రమశిక్షణతో కూడిన సేవలందించామన్నారు. మహాబాద్ నియోజకవర్గం అభివృద్ది చెందాలంటే బిజేపి అభ్యర్ధిని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. పార్టీ పెద్దల ఆశీస్సులతో తనకే టికెట్ కెటాయిస్తుందని, బిజేపి పార్టీ అభ్యర్ధిగా ప్రజల మద్దతుతో గెలుస్తామనే దీమాను వ్యక్తం చేశారు. కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు కొత్త సమ్మిరెడ్డి, యువమోర్చ నాయకులు రావుల రాజేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

నెల్లికుదురు,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)



మానుకోట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపుకై నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా గెలుపుకై సైనికుల్లా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బాలాజీ నాయక్ ఇటీవల డిసిసి ఉపాధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకాంతం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్, పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కెర సాగర్, పబ్బ సూర్యప్రకాష్, కత్తుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీని రద్దు పర్చాలి

నెల్లికుదురు,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)



మండలంలోని ఎర్రబెల్లిగూడెంలో ఇటీవల ఏకపక్షంగా నియామకం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుని ఎన్నికను రద్దు పర్చాలని గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి మల్లయ్య ఆరోపించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డికి జిల్లా కేంద్రంలో మంగళవారం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పనికర విజేందర్, పొదిలి నర్సయ్య, మర్ద హరికృష్ణలతో కలిసి వినతిపత్రాన్ని అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలను, పార్టీ నాయకులకు తెలియచేసి గ్రామంలోనే గ్రామకమిటీని ప్రకటించాల్సి ఉండగా, అదేమి లేకుండా ఏకపక్షంగా గ్రామ అధ్యక్షుని నియమకాన్ని ఎంపిక చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, ఈ ఎన్నిక చెల్లనేరదని, గ్రామంలో సమావేశం నిర్వహించి అందరి సమక్షంలో ఎన్నిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీశైలం, గట్టి ఐలయ్య, గట్టిగొర్ల సింహాద్రి, సొంటిరెడ్డి అశోక్‌రెడ్డి, గజ్జి కుమార్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 విభాగంలో గురుకుల విద్యార్ధినీల ప్రతిభ

ఇనుగుర్తి,అక్టోబర్ 17,(ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో రాయపర్తిలో చేపట్టిన 9వ జోనల్ మీట్ క్రీడా పోటీల్లో తమ గురుకుల పాఠశాల విద్యార్ధినిలు అత్యంత ప్రతిభకనపర్చి బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ భాగ్యం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....పాఠశాల నుండి 19 చెస్ విభాగంలో జి రవళికకు ప్రథమ బహుమతి, షార్టుపుట్‌లో హైమావతికి ప్రథమ బహుమతి, కబడ్డీలో హైమావతి, రవళిక, నందిని, రేష్మ, పూజ, మహేశ్వరీ, ఐశ్వర్య ప్రథమ భహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పిఈటి కవితతోపాటు అధ్యాపకులు విద్యార్ధినిలను అభినందించారు.



## బిఆర్ఎస్‌ను వీడుదామా...కాంగ్రెస్‌లో చేరుదామా...?

### మాజీ ప్రజాప్రతినిధులు రహస్యసమావేశం

### పార్టీలో గుర్తింపు కరువైందని ఆవేదన

తొర్రూరు రూరల్,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ నేతల్లో అసంతృప్తి రోజురోజుకు తారస్థాయికి చేరుతుందని ఆపార్టీ నేతలే మదనపడుతున్నారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో గతంలో ఫత్తెపురం, తొర్రూరులో ఎంపిటీసిలుగా, వెంకటాపురం, వెలికట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు తొర్రూరులోని ఓ రహస్య ప్రదేశంలో సమావేశం నిర్వహించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. తమకు పార్టీలో గుర్తింపు కొరవడిందని, ఈ క్రమంలో పార్టీని వీడాలా..కొనసాగాలా అని భవిష్యత్ కార్యచరణపై సమావేశమైనట్లు సమాచారం. ఇదిఇలా ఉంటే తొర్రూరు పట్టణంలో బిఆర్ఎస్ అసంతృప్త నేతల గురించి చర్చ జోరుగా సాగుతుందని, మాజీ ప్రజాప్రతినిధులకు ఆదరణ కరువైందని ఈ విషయం మంత్రికి తెలిసినా పట్టించుకోవడం లేదని, బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ కరువైతుందని, మంత్రి జనాధరణ లేని వారికి గుర్తింపు ఇస్తూ వారికే పెత్తనం అప్పగించడంతో సహించలేక పోతున్నారని పలువురు అసంతృప్త బిఆర్ఎస్ నేతలు బహిరంగానే విమర్శిస్తున్నారు. గుర్తింపులేని పార్టీలో ఉండటానికి బదులు పార్టీని వీడాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ సౌత్‌జోన్ సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టుకోచ్‌గా నిఖిల్

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):

ఒకటవ హాకీ ఇండియా సబ్ జూనియర్స్ సౌత్‌జోన్ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు తమిళనాడులో జరుగుతున్నాయి. తెలంగాణ బాలుర హాకీ జట్టుకు నిఖిల్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ హాకీ నుంచి ఆదేశాలు అందాయి. జిల్లా సీనియర్ క్రీడాకారుడిగా సుపరిచితుడైన నిఖిల్ ఉమ్మడి జిల్లాలో హాకీ క్రీడలో ఎన్ఐఎస్ పూర్తి చేసి హాకీ ఇండియా తరపున లెవల్ 1 పరీక్ష పాస్ అయిన ఏకైక క్రీడాకారుడిగా గుర్తింపు సాధించాడు. నిఖిల్ ఎంపిక పట్ల ప్రేంకుమార్, ఇమాం, సలీంఖాన్, రాజ్‌కుమార్, కృష్ణవేణి, ఈమంది గణేష్‌లు అభినందనలు తెలిపారు.

## గణేష్ టెంపుల్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

కొత్తగూడెం, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):

దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో స్వర్ణదుర్గ అమ్మవారి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు మంగళగౌరీ దేవిగా దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాలతో తీర్థపు బిందె, నిత్యార్చన, పంచామృత స్నపనము, పీఠార్చన, అనుష్టానములు, అమ్మవారికి ప్రీతిగా చండీ సప్తశతి హోమం, కుంకుమార్చన, చక్ర నవావరణార్చన, ఛండీ సప్తశతీ పారాయణ, దుర్గా, లక్ష్మీ, బాల అనుష్టానములు, పీఠపూజ తదితర పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

## జిపి సిబ్బంది వేతనాలు చెల్లించాలి

నెల్లికుదురు,అక్టోబర్ 17, (ప్రభాతవార్త)



మండలంలోని గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంపిడిఓ శేషాద్రీకి వినతిపత్రం అందచేసినట్లు జిపి కార్మికుల మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామాల్లో ప్రభుత్వం చెపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ విజయవంతం చేస్తున్నామన్నారు. గత 3నుండి 10నెలల నుండి సిబ్బందికి జీతాలు రాకపోవడంతో కుటుంబ జీవితాలు వీదిన పడేపరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకుని తక్షణమే సిబ్బంది చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చాంద్‌పాష, వెంకట్రాం నర్సయ్య, వెంకటమ్మ, ఎచ్ వెంకన్న, వీరస్వామి, రాము, వీరన్న, నర్సయ్య, రామ్‌కోటి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురళినాయకే టికెట్ రావాలని ప్రత్యేక పూజలు

ఇనుగుర్తి,అక్టోబర్ 17,(ప్రభాతవార్త)



మహబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా డాక్టర్ మురళినాయక్‌కే టికెట్ రావాలని కోరుతూ నెల్లికుదురు మండలంలోని తారసింగ్‌బావి వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాంకాలి రామ్‌తన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మురళినాయక్ టికెట్ రావడంతో గెలుపు తధ్యం అన్నారు.

# ఆదివాసీల సమస్యలను మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

**ఏజెన్సీ మండలాలతో ప్రత్యేక నియోజకవర్గం చేయాలి**

**తుడుందెబ్బ డిమాండ్**

**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీ సమస్యలపై తమ మ్యానిఫెస్టోలో పొందుపరచాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు. గూడూరు, కొత్తగూడ, గంగారం, గార్ల, బయ్యారం మండలాలను కలిపి ప్రత్యేక నియోజకవర్గంగా చేయాలని కూడా వారు డిమాండ్ చేసారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాటాడుతూ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఆదివాసీల హక్కులు, చట్టాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకోవడం లేదని, ఆదివాసీలలో ఐక్యత లేని కారణంగానే ఈ పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. ఎన్నికలప్పుడు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్న పార్టీలు ఆ తర్వాత ఆదివాసీల సమస్యలను విస్మరిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఆదివాసగూడెంలో యువత ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయాలన్నారు. షెడ్యూలు ప్రాంతాల్లో 29 శాఖల జిఓలను చట్టాలుగా చేసి అమలు పరచాలని, ఆదివాసీ నిరుద్యోగులందరికీ ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలని, షెడ్యూల్ ప్రాంతంలో జిఓనం 317ను రద్దు చేసి ఐటిడిఎల ద్వారా ఉద్యోగాల భర్తీ చేయాలని, బదిలీలు,



పదోన్నతులు చేపట్టేలా చూడాలని, ఐటిడిఎల నిర్వహణ తీరు మెరుగు పరచాలని ఆదివాసీ యువకులు రాజకీయ పార్టీలను డిమాండ్ చేయాలని కోరారు. భవిశ్యత్తులో మహబూబాబాద్ జిల్లాలో ఆదివాసీల ప్రాతినిద్యం బలపడే విధంగా ఏజెన్సీ మండలాలన్నింటిని కలిపి ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఆదివాసీలు పోరాటాలకు సిద్దం కావాలన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు తాటి సునిల్, పడిగె మంగయ్య, పూనెం ఎర్రయ్య, తుర్స నరేష్, పడిగె నాగేష్, ధనసరి సంతోష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి మాజీ ఎంపిపి

**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ప్రస్తుత బిజెపి జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న ఆ పార్టీని వీడి గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈమేరకు తన అనుచరగణంతో అట్టహాసంగా బిఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇందుకు ఈనెల 16ననే ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నప్పటికీ అనివార్య పరిస్థితుల్లో అది వాయిదా పడినట్లు తెలిసింది. కాగా తిరిగి ఈనెల 20న వెంకన్నను పార్టీలోకి ఆహ్వానించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. వెంకన్నతో పాటు ఆయన అనుచరగణంగా చెప్పుకుంటున్న బందాలగడ్డతండాకు చెందిన మర్రిమిట్ట గ్రామ సర్పంచ్ మాలోతు సునితబావుసింగ్‌లతో పాటు పలువురు బిజెపిని వీడి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిసింది. గతంలో కాంగ్రెస్‌పార్టీలో పని చేసిన మాజీ ఎంపిపి వెంకన్న 2018లో బిజెపిలోకి చేరి బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌కు కుడి భుజంగా మారి పార్టీలో కీలక భూమిక పోషించినప్పటికీ ఇటీవల కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్న వెంకన్న బిజెపిని వీడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. వెంకన్న పార్టీ మారుతున్నట్లు పక్షం రోజులుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ దానిని ఇప్పుడు ఆచరణలో



పెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఎన్నికల వేళ అధికారపార్టీ కండువా కప్పుకునేందుకు వెంకన్న నిర్ణయించుకోగా ఇప్పటికే బిజెపికి చెందిన గుండెంగ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ కూడా తన అనుచరగణంతో ఇటీవల ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో మండలంలోని రాజకీయ వర్గాల్లో ఈ వ్యవహారం చర్చనియాంశంగా మారింది. నియోజకవర్గంలో బిజెపి బలోపేతం కొరకు రెండు మాసాలుగా ప్రజా ఆశీర్వాద యాత్రను చేపట్టిన గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్ పూర్తి బిజీగా ఉన్న తరుణంలో చోటు చేసుకుంటున్న ఈ వలసల వ్యవహారంపై పార్టీ ఏ విధంగా స్పందిస్తుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.

# వన సర్వేక్షణ్ మొబైల్ యాప్‌పై శిక్షణ

**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

అటవీ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధి నిర్వహణకు సంబంధించిన పర్యవేక్షణలో భాగంగా అటవీశాఖ ఏర్పాటు చేసిన వన సర్వేక్షణ్ మొబైట్ యాప్‌పై అవగాహన కలిగించేందుకు గూడూరులో మంగళవారం ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఇందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బంది, గూడూరు రేంజ్ అధికారులు మొత్తం వంద మంది పాల్గొనగా క్షేత్రస్థాయిలో కూడా యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈమేరకు గూడూరు లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు, ఎఫ్‌ఆర్వో సురేష్‌లు వన సర్వేక్షణ్ యాప్ వినియోగాన్ని ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. ట్రెక్కింగ్ మువ్‌మెంట్‌పై డిజిటల్ రికార్డింగ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది వ్యక్తం చేసిన అనుమానాలను, సందేహాలను నివృత్తి చేసారు. ఈ శిక్షణా శిబిరంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన 20 మంది ఎఫ్‌ఆర్వోలు, 60 మంది ఎస్ఓలు, ఎఫ్‌బిఓలతో



పాటు గూడూరు రేంజికి చెందిన 20 మంది డిఆర్ఓలు, ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు. కాగా యాప్ వినియోగం గురించి జగన్నాయకులగూడెం అటవీ ప్రాంతంలో అధికారులు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చినట్లు డిఆర్ఓ శ్రీనివాసన్ తెలిపారు.

# గంగారంలో షోయాబుల్లాఖాన్ జయంతి



**గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ప్రముఖ జర్నలిస్టు దివంగత షోయాబుల్లాఖాన్ జయంతిని అక్కడి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈమేరకు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు షోయాబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జర్నలిజం రంగానికి ఆయన అందించిన సేవలను, సమాజంలో మార్పు కొరకు తన కథనాల అందించిన స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కూనూరు అశోక్, పల్లె సురేష్‌లతో పాటు మిగతా ప్రతినిధులు ఎదుల్లపల్లి శంకర్, గడ్డం శ్రావణ్, భారత్, శ్రీధర్, సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల కోసం అక్రమ వసూళ్లు !

**చేయి తడిపితేనే పనవుతుందటున్న సిబ్బంది**

**కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్ల మంజూరు కోసం మండలంలో అక్రమ వసూళ్ల దందా కొనసాగుతోంది. దళారుల మాట అటుంచితే పెన్షన్ల మంజూరు వ్యవహారం చూసే మండల పరిషత్ సిబ్బందే ధరఖాస్తుదారుల నుండి డబ్బులు ఆశిస్తూ చేయి చాస్తున్న వైనం మండలంలో చర్చనియాంశంగా మారింది. పెన్షన్ మంజూరు కావాలంటే ఖర్చుల కింద ముడుపులు ముట్టజెప్పాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో ధరఖాస్తుదారులకు ఇబ్బందులు తప్పడం లేదని మండల వాసులు పలువురు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం ఆగస్టు మాసం నుండి ఆసరా కొత్త పెన్షన్ల మంజూరును ప్రభుత్వం నిలిపివేసినప్పటికీ పెన్షన్‌దారులు మృతి చెందితే అర్హులైన వారి కటుంబ సభ్యులకు దానిని బదిలీ చేసే వెసులుబాటును కల్పించింది. ఆసరా పెన్షన్ పొందుతున్న భర్త చనిపోతే భార్యకు, భార్య చనిపోతే భర్తకు పెన్షన్ మంజూరు చేసే అవకాశం అధికారులకు కల్పించింది. దీనిని ఆసరా చేసుకున్న సంబంధింత మండల పరిషత్ ఉద్యోగి పెన్షన్ కోసం ధరఖాస్తు చేసుకుంటున్న వారి నుండి రూ. 2వేలు ఆ పైన ఆశిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని, అప్పుడే ఈ దందా బయట పడుతుందని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు.




# గూడూరులో ఓంకార్ వర్ధంతి




**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతిని మంగళవారం గూడూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ ఓంకార్ తన పిన్న వయసు నుండే భూస్వాముల అరాచకాలు, నైజాం పాలకులు కొనసాగించిన దోపిడి వెట్టిచాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా మడమతిప్పని పోరాటం చేసారన్నారు. పేదలకు భూములను పంచడంలో సఫలీకృతుడయ్యాడన్నారు. తన పోరాటాల్లో భాగంగా 1984లో ఎంసిపిఐయు ఏర్పాటు చేసిన తర్వాత ఓంకార్ తన తుదిశ్వాస విడిచే వరకు పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా 22 సంవత్సరాలు బడుగు, బలహీన, పీడిత ప్రజల గొంతుకగా చట్టసభల్లో తన గళం వినిపించి అసెంబ్లీ టైగర్‌గా పేరు తెచ్చుకున్నాడన్నారు. ఇది చూసి ఓర్వలేని శక్తులు కొన్ని ఆయనపై హత్యాయత్నానికి పాల్పడగా ప్రాణాలతో బయట పడ్డారన్నారు. అలాంటి నాయకుడి ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బందెల వీరస్వామి, తాడెం నర్సయ్య, బండారి సత్యం, సందీప్ పాల్గొన్నారు.

# అన్నపూర్ణేశ్వరిగా కనకదుర్గమ్మ



**గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులు కొలుచుకున్నారు. గూడూరులోని సనాతన శివాలయంలో విగ్రహ రూపంలో ఉన్న పార్వతీ దేవిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణేశ్వరిదేవిగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఇదిలా ఉండగా సాయిబాబా మందిరంలోనూ ఇదే విధంగా పూజలు నిర్వహించగా నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న దుర్గా బేకరి వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజంగా అమ్మవారే ప్రత్యక్షంగా ఉందా అన్న రీతిలో అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న భక్తులు మంగళవారం మండలపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు పట్టారు.

# మృతుడి కుటుంబానికి సాయం

**గంగారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన అల్లెం కాంతారావు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కోమట్లగూడెం కోదండరామాలయం చైర్మన్ సైప సురేష్ ఆదేశాల మేరకు సేవా కమిటి సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి క్వింటా బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# బి ఫాంల రాకతో తోక ముడిచిన అసమ్మతి

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ ఎమ్మెల్యేలను మార్చి వారిస్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అసమ్మతినేతలు రోడ్లు ఎక్కి గోల చేసినా అదినేత కెసిఆర్ పెద్దగా పట్టించుకోలేదు. ఎలాంటి ప్రాదాన్యత గూడ ఇవ్వలేదు ఈ ముగ్గురు సిట్టింగ్‌లకు తిరిగి భి ఫాం ఇవ్వడంతో చేసేది ఏమి లేక అసమ్మతి నాయకులు తోక ముడిచారు. భి ఫాం రాకముందు ఈ అసమ్మతి నేతలు ఎట్టిపరిస్థితుల్లో కూడా ఇవ్వవద్దని వీరిపై ప్రజల్లోవ్యతిరేక ఉందని ఎవ్వరినైనా నిలబెట్టితే బారి మెజార్టితోగెలిపించుకుని కెసిఆర్‌కు కానుకగా ఇస్తామని, పాత వారే పోటిలో ఉంటే తాము సహకరించమని తెగేసి చెప్పడంతో పాటు బిఆర్ఎస్‌లో కీలక నేతలైన హరిష్‌రావు, కెటిఅర్‌లను కలిసినా, ఏలాంటి ప్రయోజనం జరగగ పోగా వీరి గోలను పరిగణలోకి తీసుకోక పోవ డమే గాక తాము





ఇవ్వదలు చున్నవారికే బి ఫాంలు ఇవ్వడంతో అసమ్మతి నేతల మైండ్ బ్లాక్ అయ్యింది .తాము నేల రోజులుగా రోడ్డు ఎక్కడమేగాక సమావేశాలు పెట్టి బహిరంగంగానే అసమ్మతి వర్గం సంకేతాలు పంపినా అదిస్టానం డోంట్‌కేర్ అన్నట్లుగానే వ్యవహరించింది. ఒక విదంగా పార్టిలో ఉండాలో ఉడవద్దో అనేది మీరే తేల్చుకోవాలి అనేవిదంగా అదిస్టాం వ్యవవహరించం దనే అభిప్రాయంను అసమ్మతినేతల నుండి వ్యక్తమవుతుంది. విదిలేని పరిస్థిలోనే కొందరు రాజీపడి తిరిగి యదావిదిగానే అభ్యర్దుల గెలుపు కోసం ప్రయత్నం చేస్తామని ముందుకు రాగ మరికొందరు డైలమాలో ఉన్నారు. నేరుగానే ఎమ్మెల్యేలపై విరుచు పడటం అనేక అరోపణలు చెయ్యడము ఏగాక అదారాలు ఉన్నాయని అదినేత అవకాసం ఇస్తే తాము అదారాలు చూపిస్తామని చెప్పినా, అసమ్మతి నేతల మాటలకు విలువ ఇవ్వలేదు ఇక అసమ్మతిని అపండి అభ్యర్దుల గెలుపు కోసమే పనిచెయ్యాలి ఉంటుందనే సంకేతంను బి పాం ద్వారా స్పష్టం చేసినట్లు అయ్యింది. మహబూ బాబాద్‌లో శంకర్‌నాయక్ వద్దు కొత్త అభ్యరి ముద్దు అనే నినాదంతో తక్కెళ్లపల్లి అనుచరులు బారిగానే అసమ్మతి గళం విప్పారు.ఇదే సమయంలో పోటిలో ఉన్నశంకర్ నాయక్ ఎమ్మెల్సీని 40రోజలతర్వాత కలవలేదు అనకుండా కలిసాడు. కెసిఆర్ శంకర్ నాయక్‌ను అభ్యర్ధిగా ప్రకటించిన వెంటనే అసమ్మతి నేతలైన ఎమ్మెల్సీ రవిందర్‌రావు యంపికవితలను కలిసి, గెలుపుకోసం మద్దతు కోరాల్సి ఉండే కాని చాలా రోజులకు మాట వరుసకే కలవడం చూస్తే ఇంకా వారిమద్య సయేద్య కుదిరినట్లుగా కనిపించడం లేదు. శంకర్‌నాయక్ ఈ అసమ్మతిని పెద్దగా పరిగణ లోకి తీసుకోకుండానే తనదైన రీతిలో ప్రచా రంలో దూసుకు పోతున్నాడు ఇదే సమయంలో అసమ్మతినేతలు మాత్రం ఇంకా ప్రచారంలో కనిపించడంలేదు ఈఅసమ్మతి నాయకులు రాజీ పడుతారా లేదంటే శంకర్ నాయక్‌ను ఓడించడం కోసం మరోదారిని చూసుకుంటారా అనేది ఇంకా సస్పెన్షన్‌గానే ఉంది. ఈఅసమ్మతి వర్గంను రాజిచెయ్యడం కోసం అదిస్టానం కూడా ప్రసాదన్యత ఇచ్చినట్లుగా కనిపంచడం లేదు .ఇక డోర్నకల్‌లో రెడ్యాకు బిపాం రావడంతో అసమ్మతి నేతల నోరు లేవ్వడం లేదు. ఈ అసమ్మతి వర్గం మంత్రి సత్యవతి అనుచరులుగా ముద్రపడి ఉన్నారు. ఇల్లందులో హరిప్రియకు వ్యతి రేకంగా బి ఫాం వచ్చేదాక తీవ్రంగానే తమ వంతు ప్రయత్నాలు చేసినా ఏలాంటి ఫలితం కనించలేదు చివరికి



ఈఅసమ్మతి నేతలు ఉంటే ఉండవచ్చు లేదంటే పోవచ్చు అనే దానికి ఈ బిఫాంలే నిదర్శనం. ఇక బుసకొట్టెఅవకాశం లేదు ఎవ్వరైనా అతిక్రమిస్తే వేటుపడటమే ఉంటుందితప్ప మరొమార్గం ఉండదు ఇకఅసమ్మతి నేతల గొంతుల్లో వెలకాయ పడ్డట్లు అయ్యింది, ఇల్లందులో అసమ్మతి నేతల్లో ఎమ్మెల్సీ తాతమదు, మంత్రి సత్యవతిరాథోడ్ యంపి కవిత అనుచరులు ఉన్నారనే ప్రచారం ఉంది. ఏది ఏమైనా చేసిది ఏమిలేక ఈ అసమ్మతి తోకముడుచుకున్నారు.

# ఎన్నికల నియమావళి కనుగుణంగా విధులు నిర్వహించాలి

-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య

నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఎన్నికల నియమావళి కనుగుణంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రవీణ్య పేర్కొన్నారు. మంగళ వారం కలెక్టర్ వరంగల్ వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్టను ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా డబ్బు, మధ్యం, అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ప్లైయింగ్ స్క్వాడన్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు 9 వీడియో వ్యూవింగ్ టీ2ంలు నియమించగా నర్సంపేట నియోజక వర్గంలో 3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో గల స్ట్రాంగ్ రూమ్‌లను ఈవిఎం గోడౌన్‌ల వద్ద రక్షణ, భద్రతను కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు అనునిత్యం అప్రమత్తంగా ఉండా లన్నారు. అనంతరం కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించి



పెండింగ్‌లో ఉండకుండా దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ తిర్మల్‌రావు, ఎంఆర్వో విశ్వప్రసాద్, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం: ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలని నెరవేర్చని మోసపూరిత బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెనరమేష్ అన్నారు. అమీనాబాద్ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, యువజన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బండి హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీని కాఫి కొట్టారన్నారు. ఎన్ని మోసాలు జిమ్మిక్కులు చేసిన ఓటమి తప్పదు అన్నారు. ప్రజలు ఎల్లప్పుడు కాంగ్రెస్ వెంటే ఉంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు నాయకులు



ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15వేల వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి పంటకు 500, బోనస్ గృహజ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం క్రింద విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా క్రార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ 4వేల నెలవారి పింఛన్, 10లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల నాలుగు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామి ఆచ్చరు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి బాలరాజు, యువజ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ ఉపసర్పంచ్ లింగస్వామి, వంశీకృష్ణ, రేవతి దామోదర్, చీర అశోక్, లలిత శంకర్, హైమ సుధాకర్, రాణిసారయ్య, కోఆప్షన్ సభ్యులు దయ్యాల సాంబయ్య, సౌరబ్ సదయ్య, సౌరబ్ రమేష్, పత్తినాయక్‌తండా యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, యువజన నాయకులు అమ్మ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి

రాయపర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలా రామ్మూర్తి మంగళవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అతని ప్రార్థీవ దేహానికి నివాళ్లు అర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ నలమాస సారయ్య, మండల కోఆప్షన్ నెంబర్ అశ్రఫ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడి

### -రూపాయలు లక్ష నగదు స్వాధీనం

నర్సంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని రాజపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో వివరాల మేరకు టాస్క్‌పోర్సు పోలీసులు దాడలు చేశారు. టాస్క్‌ఫోర్సు సిఐలు పులి రమేష్, దేవేందర్‌ల ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఇట్టి దాడులలో రూపాయలు 107190, తొమ్మిది సెల్‌ఫోన్లు, మూడు టూవిలర్‌తో పాటు 11 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని నర్సంపేట పోలీసులకు అప్పగించారు. అరెస్టు అయిన వారిలో చిర్ర రవికుమార్, గట్టె ఆగయ్య, ఆంగోతు బాలు, కడారి స్వామి, ఎండి హుస్సేన్, పోనబోయిన అనిల్, బుడిగె అశోక్, గండికోట సాయికుమార్, బుడిగె రాజు, ఎండి. శ్రీనివాస్, బొంత కుమార్‌లు ఉన్నారు. ఈ దాడులలో స్థానిక ఎస్ఐ శీలం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్పరెన్స్

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :



మంగళ వారం సాయంత్రం జిల్లాలోని మూడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలంగాణ శాసనసభ ఎన్నికలు -2023 నిర్వహణకు తీసుకో వాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపత్యంలో రిటర్నింగ్ అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి శిక్షణ తరగతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టి దశల వారిగా శిక్షణ తరగుతులు నిర్వహించాలని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా తెలియచేశారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో స్ట్రాంగ్‌రూమ్ భద్రతా చర్యలు, కావాల్సిన ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ పనిని తక్షణమే పూర్తిచేసి రోజువారి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాలకుర్తి రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్నికల ట్రైనింగ్‌నోడల్ ఆఫీసర్ అనిల్‌కుమార్, సీపీవో ఇస్మాయిల్, డీఆర్‌డీవో మొగులప్ప, డీపీవో రంగాచారి, జనగామ ఆర్ఓ మురళీకృష్ణ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌వో రామ్మూర్తి, మాస్టర్ ట్రేనర్స్ రామరాజు, సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.